# నిజం చెపుతాం


Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 15-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:94 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## సవాల్ చేస్తే సౌండ్ ఆగిపోయింది

ఏపీ మంత్రి నారా లోకేశ్, వైసీపీ అధినేత జగన్‌పై ధ్వజమెత్తారు. జగన్ చేసిన ఆరోపణలపై సవాల్ విసిరితే స్పందన కరవైందని, ఇది ఆయన వైఖరికి నిదర్శనమని లోకేశ్ వ్యాఖ్యానించారు. "సవాల్ చేస్తే సౌండ్ ఆఫ్!" అంటూ జగన్‌ను ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు సంధించారు."బురద చల్లడం పారిపోయి ప్యాలెస్‌లో దాక్కోవడం జగన్ గారికి అలవాటు.




## హైదరాబాదులో పార్థి గ్యాంగ్ మెంబర్స్ అరెస్ట్

- పగలు రెక్కీ నిర్వహిస్తూ రాత్రి పూట గంధపు చెక్కలు చోరీ
- పార్థి గ్యాంగ్ కు చెందిన నలుగురు మహిళల అరెస్టు
- పరారీలో మరో 19 మంది మహరాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల పార్థి గ్యాంగ్ సభ్యులు




హైదరాబాద్,జూన్14,(నిజం చెపుతాం) హైదరాబాద్ నగరంలో శ్రీగంధం చెట్లను నరికి చోరీ చేస్తున్న పార్ధి ముఠాకు చెందిన నలుగురు మహిళలను జూబ్లీహిల్స్ పోలీసులు నిన్న అరెస్టు చేశారు. ఈ మేరకు పోలీస్ అధికారి మధుసూధన్ తెలిపిన వివరాల ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం.5లో నివాసం ఉంటున్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బాలప్రసాద్ ఇంటి ఆవరణలో ఉన్న శ్రీగంధం చెట్లను కొందరు వ్యక్తులు రెండు రోజుల క్రితం నరికి, చెక్కలను అపహరించారు.

## కేరళలో నైరుతి రుతుపవనాల ఎఫెక్ట్...

- కేరళలో నేటి నుంచి భారీ వర్షాలు
- కాసరగోడ్, కన్నూర్, కోజికోడ్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండీ
- నేడు, రేపు విద్యాసంస్థలను బంద్ చేయాలని ఆదేశించిన కన్నూర్ జిల్లా కలెక్టర్




నైరుతి రుతుపవనాల ప్రభావంతో కేరళలో తిరిగి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) భారీ తుపాను హెచ్చరికలు జారీ చేసింది. నేటి నుంచి నాలుగు రోజుల పాటు కేరళ వ్యాప్తంగా విస్తారంగా భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.

## అసత్యఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం




- తిరుమల లడ్డూపై ఆరోపణలు చేసిన నవీన్ కుమార్ కు వైద్య పరీక్షలు చేయించిన టీటీడీ
- నాలుకను నవీన్ తను కొరుక్కోవడం వల్లనే గాయమైందని తేల్చిన వైద్యులు

తిరుమల లడ్డూ ప్రసాదంపై సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారంపై టీటీడీ తీవ్రంగా స్పందించింది. తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లాకు చెందిన నవీన్ కుమార్ అనే వ్యక్తి చేసిన ఆరోపణలను టీటీడీ ఖండించింది. తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టీటీడీ హెచ్చరించింది.రంగారెడ్డి జిల్లాకు చెందిన నవీన్ కుమార్ అనే వ్యక్తి ఈ నెల 8న తిరుమలలో లడ్డూ ప్రసాదం తింటున్న సమయంలో తన నాలుకకు గాయమైందని

## కేటీఆర్‌పై కేసు నమోదు చేసిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు...

హైదరాబాద్,జూన్14,(నిజం చెపుతాం) సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టకు భంగం కలిగించేలా అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్ ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.రేవంత్ రెడ్డిని కించపరిచేలా, ఆయన ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశంతో కేటీఆర్ ఉద్దేశపూర్వకంగానే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్ తన ఫిర్యాదులో ఆరోపించారు. కేటీఆర్ చేసిన నిరాధారమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలతో కూడిన వీడియో ఒకటి ఆన్‌లైన్‌లో విస్తృతంగా ప్రచారం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై మాజీ సీఎం కేసీఆర్‌ను విచారణ కమిషన్ ప్రశ్నిస్తున్న సున్నితమైన తరుణంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి, ప్రజా శాంతికి భంగం కలిగించే ప్రమాదం ఉందని ఫిర్యాదులో వివరించారు.

- సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కేటీఆర్‌పై ఆరోపణలు
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్ ఫిర్యాదుతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల కేసు
- బీఎన్ఎస్ సెక్షన్ 353(2), 352 కింద కేటీఆర్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు
- సీఎం ప్రతిష్టను దెబ్బతీసి, శాంతికి భంగం కలిగించేలా వ్యాఖ్యలని ఫిర్యాదులో ఆరోపణ






## ఫీజుల ఖరారుపై లోతైన, శాస్త్రీయ అధ్యయనం చేయాలి

**ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు చట్టంపై సీఎం సానుకూలత**

- ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపుపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం
- ప్రతిసారీ ఫీజులు పెంచడంపై అధికారులను ప్రశ్నించిన ముఖ్యమంత్రి
- గత ప్రభుత్వ విజిలెన్స్ నివేదికలపైనా ఆరా తీసిన సీఎం
- జులైలో కౌన్సెలింగ్, నెలరోజుల్లో ఫీజుల ఖరారుపై నెలకొన్న సందిగ్ధత

హైదరాబాద్,జూన్14,(నిజం చెపుతాం) రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో తరచూ ఫీజులు పెంచుతుండటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఇలాగే ఫీజులు పెరుగుతూ పోతే భవిష్యత్తులో కన్వీనర్ కోటా సీట్లలో చేరేందుకు కూడా విద్యార్థులు వెనుకాడే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం విద్యాశాఖ ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది.రాబోయే మూడేళ్ల (2025-26, 2026-27, 2027-28 విద్యా సంవత్సరాలు) కాలానికి ఇంజినీరింగ్ కళాశాలలకు కొత్త ఫీజులను ఖరారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు గుడ్ న్యూస్...

- ఈడీ దాఖలు చేసిన రెస్టిట్యూషన్ అప్లికేషన్‌కు హైదరాబాద్ స్పెషల్ పీఎంఎల్‌ఏ కోర్టు ఆమోదం
- ఆస్తుల జాబితాలో 397 వ్యవసాయ భూములు, నివాస ప్లాట్లు, వాణిజ్య స్థలాలు, అపార్ట్ మెంట్లు
- పునరుద్ధరించబడిన ఆస్తుల విలువ మొత్తం రూ.3,950 కోట్లు

2

## గద్దర్ ఫౌండేషన్‌కు తెలంగాణ ప్రభుత్వం చేయూత..

- సీఎం రేవంత్ రెడ్డి నిధుల కేటాయింపుకు ఆమోదం
- గద్దర్ ఆశయాలు, సాంస్కృతిక సేవపై పరిశోధనలకు మద్దతు




## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై రామ్మోహన్ నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష

**దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడి**

- నా తండ్రి ఇలాగే మరణించారు.. వారి బాధను అర్థం చేసుకోగలను: రామ్మోహన్ నాయుడు
- హెూంశాఖ సెక్రటరీ నేతృత్వంలో మరో ప్రత్యేక బృందం
- లభ్యమైన బ్లాక్ బాక్స్, విశ్లేషణ తర్వాత వివరాలు వెల్లడిస్తామన్న మంత్రి



న్యూఢిల్లీ,జూన్14,(నిజం చెపుతాం) "నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాద ప్రభావ కుటుంబాల బాధ నాకు తెలుసు.. నేను అర్థం చేసుకోగలను" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ దుర్ఘటనపై శనివారం ఆయన ఢిల్లీలో ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టామని, గుజరాత్ ప్రభుత్వం, పౌర విమానయాన శాఖ సమన్వయంతో పనిచేశాయని తెలిపారు. "ఘటన జరిగిన వెంటనే మంటలను అదుపులోకి తెచ్చి, మృతదేహాలను తరలించాం. ఈ దుర్ఘటనపై తక్షణమే దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే ఈ కమిటీలో మరికొంత మంది సభ్యులను కూడా చేర్చుతాం" అని వివరించారు.

## ఆధార్ ఉచిత అప్‌డేట్ గడువు పొడిగింపు...




- ఆధార్ డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌డేట్ చేసుకునే గడువు పెంపు
- మరో ఏడాది పాటు, అంటే 2026 జూన్ 14 వరకు అవకాశం
- భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ఈ నిర్ణయం
- 'మై ఆధార్' పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌లోడ్

## తెలంగాణ నీటి హక్కులకు బీఆర్ఎస్సే నష్టం చేసింది




- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై హరీశ్ ఆరోపణలను ఖండించిన మంత్రి ఉత్తమ్
- ప్రాజెక్టుపై కేంద్రానికి జనవరి 22నే లేఖ రాశామన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి
- జగన్, కేసీఆర్ అవగాహనతోనే ఏపీకి తెలంగాణ నీళ్లు అందాయని వ్యాఖ్య

# ఫీజుల ఖరారుపై లోతైన, శాస్త్రీయ అధ్యయనం చేయాలని ఆదేశం

రాబోయే మూడేళ్ల (2025-26, 2026-27, 2027-28 విద్యా సంవత్సరాలు) కాలానికి ఇంజినీరింగ్ కళాశాలలకు కొత్త ఫీజులను ఖరారు చేసేందుకు అధికారులు రూపొందించిన నివేదికను సీఎంకు సమర్పించారు. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం ఫీజుల పెంపునకు అనుసరిస్తున్న ప్రామాణికత ఏమిటని అధికారులను రేవంత్‌రెడ్డి ప్రశ్నించినట్లు సమాచారం. “ప్రతిసారీ ఫీజులు ఎందుకు పెంచుతున్నారు? కళాశాలలు అందిస్తున్న విద్యా నాణ్యత ఏ స్థాయిలో ఉంది? యాజమాన్యాలు నిబంధనలు పాటిస్తున్నాయా లేదా?” వంటి అంశాలపై ఆయన ఆరా తీశారు. ఫీజుల ఖరారు విషయంలో ఆలస్యమైనా పర్వాలేదని, మరింత లోతుగా, శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్టు తెలిసింది.గతంలో, 2016 విద్యా సంవత్సరంలో, నాటి ప్రభుత్వం 40 విజిలెన్స్ బృందాలను ఇంజినీరింగ్ కళాశాలలకు పంపి, రికార్డులను తనిఖీ చేయించిందని సీఎం గుర్తుచేశారు. ఆ విజిలెన్స్ నివేదికలు ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయని, వాటి ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకున్నారనే వివరాలను కూడా ఆయన అధికారుల నుంచి కోరినట్లు సమాచారం. ఈ చర్చ సందర్భంగా, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ అంశాన్ని అధికారులు ప్రస్తావించగా, ఇంజినీరింగ్ విద్య తరహాలోనే పాఠశాలల ఫీజుల నియంత్రణకు కూడా ఒక సమగ్రమైన చట్టం తీసుకువద్దామని, దీనిపై కూడా క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించినట్టు తెలిసింది.ల రోజుల్లో ఫీజుల ఖరారు సాధ్యమేనా?రాబోయే 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి బీటెక్ సీట్ల భర్తీ ప్రక్రియ జులై మొదటి లేదా రెండో వారంలో ప్రారంభం కావాల్సి ఉంది. అప్పటికల్లా ప్రభుత్వం కొత్త ఫీజులను ఖరారు చేస్తూ అధికారిక ఉత్తర్వులు (జీవో) జారీ చేయాలి. అయితే, ఫీజుల ఖరారుపై మరింత సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించిన నేపథ్యంలో మిగిలిన నెల రోజుల వ్యవధిలో ఈ ప్రక్రియ పూర్తవుతుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో కూడా కొత్త ఫీజులను సకాలంలో ఖరారు చేయని సందర్భాల్లో, పాత ఫీజులనే వసూలు చేసి, కొత్త ఫీజులు ఖరారైన తర్వాత వ్యత్యాసాన్ని సర్దుబాటు చేసుకునేలా కళాశాలలకు అనుమతిచ్చారు. ఈసారి కూడా అదే విధానాన్ని అనుసరిస్తారా, లేక ఈ సంవత్సరానికి ఫీజుల పెంపును వాయిదా వేస్తారా అనేది తేలాల్సి ఉంది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయంలో ప్రభుత్వ నిర్ణయం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# హైదరాబాదులో పార్ధి గ్యాంగ్ మెంబర్స్ అరెస్ట్

హైదరాబాద్ నగరంలో శ్రీగంధం చెట్లను నరికి చోరీ చేస్తున్న పార్ధి ముఠాకు చెందిన నలుగురు మహిళలను జూబ్లీహిల్స్ పోలీసులు నిన్న అరెస్టు చేశారు. ఈ మేరకు పోలీస్ అధికారి మధుసూధన్ తెలిపిన వివరాల ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం.5లో నివాసం ఉంటున్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బాలప్రసాద్ ఇంటి ఆవరణలో ఉన్న శ్రీగంధం చెట్లను కొందరు వ్యక్తులు రెండు రోజుల క్రితం నరికి, చెక్కలను అపహరించారు. మరుసటి రోజు చెట్లు నరికిన విషయాన్ని గుర్తించిన బాలప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని పార్ధి తెగకు చెందిన ముఠా నగరంలో శ్రీగంధం చెట్లను నరికి చోరీ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దాదాపు 40 నుంచి 50 సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా, నిందితులు జూబ్లీహిల్స్ నుంచి ఉప్పల్ వరకు ఆటోలో ప్రయాణించినట్లు తేలింది. ఈ క్రమంలో ఆటో డ్రైవర్‌ను విచారించగా, కొంతమంది మహిళలు తన ఆటోలో ఎక్కి ఉప్పల్‌లో దిగారని చెప్పాడు. ఆటో డ్రైవర్ ఇచ్చిన సమాచారం ఆధారంగా ఉప్పల్ చెరువు సమీపంలో గాలింపు చర్యలు చేపట్టి నలుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. అదే సమయంలో పోలీసులను చూసి మరికొందరు పరారయ్యారు.పట్టుబడిన మహిళలను విచారించగా, 20 పార్ధి కుటుంబాలకు చెందిన తాము 20 రోజుల క్రితం నగరానికి వచ్చామని, పిల్లలు, పెద్దలతో కలిసి పగటిపూట రెక్కీ నిర్వహించి, రాత్రి సమయాల్లో శ్రీగంధం చెట్లను నరికి దుంగలను చోరీ చేస్తుంటామని అంగీకరించారు. గంధం చెక్కలకు మార్కెట్లో గ్రేడ్‌లను బట్టి టన్నుకు రూ.9 వేల నుంచి రూ.18 వేల వరకు ధర పలుకుతుందని వెల్లడించారు. కాలనీల్లో తిరుగుతూ వస్తువులను విక్రయిస్తున్నట్లుగా నటిస్తూ ఎవరికీ అనుమానం రాకుండా శ్రీగంధం చెట్లను గుర్తిస్తారని పోలీసుల విచారణలో తేలింది.ఈ ఘటనలో మధ్యప్రదేశ్‌లోని కట్నీ జిల్లాకు చెందిన పాలన్ బపాయి పర్ధీ (26), షాహనాజ్ బాయ్ (35), నిమత్ బాయి (43), మాధురీ అదివాసీ (25)లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో మరో 19 మంది నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు చేపట్టామని పోలీసులు తెలిపారు.

# గోదావరి-బనకచర్ల వివాదం: వైసీపీ అధినేత జగన్‌ను లాగిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టాలని భావిస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన విమర్శలను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఖండించారు. హరీశ్ రావు వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఆయన కొట్టిపారేశారు.ఈ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం పూర్తి నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. “గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై మా అభ్యంతరాలను వివరిస్తూ ఈ ఏడాది జనవరి 22వ తేదీనే కేంద్ర జలశక్తి శాఖ మంత్రికి, ఆర్థిక శాఖ మంత్రికి స్వయంగా లేఖ రాశాను. ఈ ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మౌనం వహించలేదు, చట్టపరంగానే మా పోరాటాన్ని కొనసాగిస్తున్నాం” అని ఆయన వివరించారు.తెలంగాణ నదీ జలాల హక్కులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే తీవ్ర నష్టం కలిగించిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. “కృష్ణా నదిలో తెలంగాణ వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేసి రాష్ట్రానికి అన్యాయం చేసింది బీఆర్ఎస్ కాదా? వారి హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి ఏపీకి నీటిని తరలించారు. అప్పుడు రాయలసీమ ఎత్తిపోతల పథకంపై అపెక్స్ కౌన్సిల్‌ను ఎందుకు సంప్రదించలేదు?” అని ఆయన ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్ రోజూ మూడు టీఎంసీల నీటిని తరలిస్తుంటే నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కేవలం ప్రేక్షకపాత్ర పోషించారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. “జగన్, కేసీఆర్ మధ్య ఉన్న అవగాహనతోనే తెలంగాణకు రావాల్సిన నీటిని ఏపీకి దోచిపెట్టారు” అని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. హరీశ్‌రావు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

# ఆధార్ ఉచిత అప్‌డేట్ గడువు మళ్లీ పొడిగింపు: మరో ఏడాది ఛాన్స్!

ఆధార్ కార్డు వినియోగదారులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) శుభవార్తను అందించింది. ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును మరోసారి పొడిగించింది. ఈ ఉచిత సేవలకు వాస్తవానికి నేటితో (జూన్ 14) గడువు ముగియాల్సి ఉండగా, దానిని మరో ఏడాది పాటు, అంటే 2026 జూన్ 14వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు యూఐడీఏఐ ‘ఎక్స్’ వేదికగా ప్రకటించింది.ఆధార్‌ను అప్‌డేట్‌గా ఉంచేందుకు డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని మరోసారి కల్పిస్తున్నామని, దీనివల్ల లక్షలాది మందికి ప్రయోజనం చేకూరుతుందని యూఐడీఏఐ వెల్లడించింది.ఆధార్ కార్డులోని వివరాలను ఎప్పటికప్పుడు తాజాగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం గుర్తింపు ధృవీకరణ పత్రం (పీఓఐ), చిరునామా ధృవీకరణ పత్రం (పీఓఏ)లను ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తోంది. వివాహం, ఉన్నత చదువులు లేదా ఉద్యోగ రీత్యా నివాసం మారిన వారికి ఈ అవకాశం ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాగే, ఆధార్ కార్డు పొంది పదేళ్లు పూర్తయిన ప్రతి ఒక్కరూ తమ వివరాలను తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాలని యూఐడీఏఐ గతంలోనే స్పష్టం చేసింది.ఈ ఉచిత అప్‌డేట్ సేవలను ‘మై ఆధార్’ పోర్టల్ ద్వారా పొందవచ్చు. గతంలో ఆధార్ కేంద్రాలకు వెళ్లి వివరాలను మార్చుకోవాలంటే రూ. 50 రుసుము చెల్లించాల్సి ఉండేది. ఇప్పుడు ఆన్‌లైన్‌లో ఎటువంటి ఖర్చు లేకుండానే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు.

# గద్దర్ ఫౌండేషన్‌కు తెలంగాణ ప్రభుత్వం చేయూత.. రూ.3 కోట్లు మంజూరు

ప్రముఖ విప్లవ కవి, వాగ్గేయకారుడు, దివంగత గద్దర్ సేవలను గౌరవిస్తూ ఆయన ఆశయాలను సజీవంగా ఉంచే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గద్దర్ ఫౌండేషన్‌కు మూడు కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. సీఎం రేవంత్ రెడ్డి ఈ నిధుల కేటాయింపునకు ఇటీవలే ఆమోదముద్ర వేశారు. గద్దర్ భావజాలాన్ని పరిరక్షించడం, ఆయన ఆలోచనలు, సాంస్కృతిక ప్రభావంపై పరిశోధనలను ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ నిధులను గద్దర్ ఫౌండేషన్ చేపట్టే వివిధ కార్యక్రమాలకు వినియోగించనున్నారు.ముఖ్యంగా గద్దర్ స్ఫూర్తిని కొనసాగించే పరిశోధన కార్యక్రమాలు, ఆయన స్మారకార్థం చేపట్టే ప్రాజెక్టులు, గద్దర్ జయంతి వంటి కార్యక్రమాల నిర్వహణకు ఈ ఆర్థిక సహాయం ఉపయోగపడనుంది. గద్దర్ రచించిన పాటలు, ఆయన చేసిన పోరాటాలు, అందించిన సృజనాత్మక సందేశాన్ని భవిష్యత్ తరాలకు చేరవేయాలనేది ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశం. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ, అణగారిన వర్గాల హక్కుల కోసం గద్దర్ చేసిన నిరంతర పోరాటానికి గుర్తింపుగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.గద్దర్ తన జీవితాంతం కుల వివక్ష, సామాజిక అన్యాయాలపై తన గళాన్ని బలంగా వినిపించారు. తెలంగాణ ఉద్యమ సాంస్కృతిక విభాగంలో ఆయన పోషించిన పాత్ర అత్యంత కీలకమైనది. తన పాటలు, ప్రసంగాల ద్వారా సామాజిక సమస్యలపై ప్రజల్లో చైతన్యం రగిలించడంలో గద్దర్ ముందున్నారు. 2023 ఆగస్టులో ఆయన మరణం ఒక శకానికి ముగింపు పలికినప్పటికీ, గద్దర్ ఫౌండేషన్ ద్వారా ఆయన ప్రభావం కొనసాగుతోంది. ఇప్పటికే హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో గద్దర్ స్మారక చిహ్నం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే.గద్దర్ ఫౌండేషన్‌కు ఈ మూడు కోట్ల రూపాయల కేటాయింపు ద్వారా ఆయన ప్రబోధించిన సమానత్వం, న్యాయం, సాంస్కృతిక వైభవం వంటి విలువలను పరిరక్షించి, రాబోయే తరాలకు అందించాలన్నదే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయంగా కనిపిస్తోంది.

## కేరళలో నైరుతి రుతుపవనాల ఎఫెక్ట్...

నైరుతి రుతుపవనాల ప్రభావంతో కేరళలో తిరిగి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) భారీ తుపాను హెచ్చరికలు జారీ చేసింది. నేటి నుంచి నాలుగు రోజుల పాటు కేరళ వ్యాప్తంగా విస్తారంగా భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.రళలోని కాసరగోడ్, కన్నూర్, కోజికోడ్ జిల్లాలకు ఐఎండీ 14, 15 తేదీల్లో రెడ్ అలర్ట్ జారీ చేసింది. మరికొన్ని జిల్లాల్లో ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లను ప్రకటించింది. దీంతో కన్నూర్ జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, అంగన్‌వాడీలు, ప్రొఫెషనల్ కాలేజీలు, ట్యూషన్ సెంటర్లన్నీ ఈ రోజు, రేపు మూసివేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.మరోవైపు తీరప్రాంతంలో 35 - 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున 17వ తేదీ వరకు కేరళ, కర్ణాటక, లక్షద్వీప్ ప్రాంతాల జాలర్లు చేపల వేటకు వెళ్లవద్దని ఐఎండీ హెచ్చరించింది.

## తిరుమల లడ్డూపై సోషల్ మీడియాలో ప్రచారం..

టీటీడీ స్పందనతిరుమల లడ్డూ ప్రసాదంపై సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారంపై టీటీడీ తీవ్రంగా స్పందించింది. తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లాకు చెందిన నవీన్ కుమార్ అనే వ్యక్తి చేసిన ఆరోపణలను టీటీడీ ఖండించింది. తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టీటీడీ హెచ్చరించింది.రంగారెడ్డి జిల్లాకు చెందిన నవీన్ కుమార్ అనే వ్యక్తి ఈ నెల 8న తిరుమలలో లడ్డూ ప్రసాదం తింటున్న సమయంలో తన నాలుకకు గాయమైందని ఆరోపిస్తూ, ఆ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం చేశాడు.ఈ ఆరోపణలపై తక్షణమే స్పందించిన టీటీడీ, సంబంధిత వ్యక్తికి వైద్య సహాయం అందిస్తూ తిరుమలలోని అశ్విని ఆసుపత్రికి తరలించి పరీక్షలు నిర్వహించింది. అనంతరం మరింత స్పష్టత కోసం స్విమ్స్ ఆసుపత్రిలో కూడా వైద్య పరీక్షలు చేయించారు. లడ్డూ ప్రసాదంలో ఎటువంటి ఇతర పదార్థాలు లేవని, నవీన్ ఆరోపించిన గాయం తన నాలుకను తానే గట్టిగా కొరుక్కోవడం వల్ల సంభవించిందని వైద్యులు తేల్చారు. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తు జరిగిన సంఘటన అని వైద్య నిపుణులు స్పష్టం చేశారు.టీటీడీ నుండి పరిహారం పొందాలనే ఉద్దేశంతో నవీన్ కుమార్ కావాలని లడ్డూ ప్రసాదంపై అసత్య ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశాడని టీటీడీ అధికారులు వెల్లడించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలతో భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీయలేరని, కావాలని ఇలాంటి ఆరోపణలు చేస్తే మాత్రం సహించేది లేదని టీటీడీ అధికారులు హెచ్చరించారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు గుడ్ న్యూస్ .. బాధితుల సొమ్ము చెల్లించేందుకు చర్యలు!

అగ్రిగోల్డ్ బాధితులకు శుభవార్త అందింది. అగ్రిగోల్డ్ గ్రూప్ కంపెనీలకు చెందిన రూ.1000 కోట్ల విలువైన స్థిర, చరాస్తులను బాధితులకు అప్పగించేందుకు ఈడీ గత నెలలో దాఖలు చేసిన రెస్టిట్యూషన్ అప్లికేషన్‌కు హైదరాబాద్ స్పెషల్ పీఎంఎల్ఏ కోర్టు తాజాగా ఆమోదం తెలిపింది. గత కొన్నేళ్లుగా అగ్రిగోల్డ్ బాధితులు పోరాటం చేస్తూనే ఉన్నారు. సుమారు 19 లక్షల మంది అగ్రిగోల్డ్ యాజమాన్యం మూలంగా మోసపోయినట్లు ఈడీ గుర్తించింది. బాధితులను ఆదుకునేందుకు ఈడీ కీలక ముందడుగు వేసింది.తాజాగా అగ్రిగోల్డ్ గ్రూప్ కంపెనీల నుంచి సీజ్ చేసిన రూ.611 కోట్ల విలువైన ఆస్తులను పునరుద్ధరించి ప్రభుత్వానికి అప్పగించింది. దీని ద్వారా ఆస్తులను బాధితులకు పంపిణీ చేయడానికి మార్గం సుగమమైంది. అప్పటి ఆస్తుల విలువ రూ.611 కోట్లు కాగా, ప్రస్తుత మార్కెట్ వ్యాల్యూ ప్రకారం రూ.1000 కోట్లకు పైగా ఉంటుంది. ఇంతకు ముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో కూడా ఈడీ సుమారు రూ.3,339 కోట్ల విలువైన ఆస్తులను బాధితులకు తిరిగి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంది.ఇప్పుడు తాజా ఆస్తులతో కలిపి మొత్తం రూ.3,950 కోట్ల విలువైన ఆస్తులు బాధితులకు పునరుద్ధరించబడ్డాయి. ఈ ఆస్తుల విలువ మార్కెట్ విలువ ప్రకారం రూ.7 వేల కోట్లకు పైగా ఉంటుందని అంచనా. పునరుద్ధరించబడిన ఆస్తుల జాబితాలో 397 వ్యవసాయ భూములు, నివాస ప్లాట్లు, వాణిజ్య స్థలాలు, అపార్ట్‌మెంట్లు ఉన్నాయి. వీటిలో 380 ఆస్తులు ఆంధ్రప్రదేశ్‌లో, 13 తెలంగాణలో, 4 కర్ణాటకలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ తాజా పరిణామంతో అగ్రిగోల్డ్ బాధితులకు త్వరలో చెల్లింపులు జరగనున్నాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై రామ్మోహన్ నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష

శుక్రవారం సాయంత్రం ఘటనా స్థలంలో విమాన బ్లాక్‌బాక్స్ లభ్యమైందని, దానిని విశ్లేషించిన తర్వాత ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్పష్టత వస్తుందని ఆయన తెలిపారు. “బ్లాక్ బాక్స్‌లో ఏముందో తెలుసుకోవడానికి ఎదురుచూస్తున్నాం” అని పేర్కొన్నారు.దర్యాప్తు ప్రక్రియ గురించి వివరిస్తూ, “హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశాం. ఇందులో వివిధ రంగాలకు చెందిన నిపుణులు, ప్రత్యేక అధికారులు సభ్యులుగా ఉంటారు. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ దోహదపడుతుంది. నిపుణుల విచారణ పూర్తయిన తర్వాత, తగిన సమయంలో మీడియాకు అన్ని వివరాలు వెల్లడిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని ఆశిస్తున్నాం. అంతేకాకుండా, బోయింగ్ 787 సిరీస్ విమానాలను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేశాం” అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# ఎమ్మెల్యే ఐలయ్య ఇంట్లో పనిమనిషి మృతిపై జ్యూడిషల్ విచారణ చేయాలి

**- బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే ఆదుకోవాలి**
**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్**




యాదగిరిగుట్ట,జూన్14(నిజంచెపుతాం)యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇంట్లో పనిమనిషి గంధ మల్ల రవి శుక్రవారం రాత్రి 10 గంటల తర్వాత ఎమ్మెల్యే నివాసంలోని నాలుగవంతస్తులో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు,అయితే సుమారు 12 గంటలు గడిచినా కూడా ఎలాంటి సమాచారం బయటకు పొక్కనీయకుండా ఎందుకు రహస్యంగా భువనగిరి కి తరలించరు,ఆ సమయంలో మీడియా వాళ్లకు ఏమన్నా తెలియజేశారా ఒక ప్రజాప్రతినితో ఇంట్లో ఇలాంటి ఘోరం జరిగినప్పుడు అధికారులకు,మీడియాకు తెలియజేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యే కి లేదా అని ఏ కారణంతో అతను ఆత్మహత్య చేసుకోవాల్సి వచ్చిందని అతని భార్య రాసి ఇచ్చిన ఫిర్యాదు పై కూడా బెదిరించి రాసినట్టు ఈ నియోజకవర్గ ప్రజలకు అనుమానంగా ఉందని, పనిమనిషి మృతి మీద ప్రజలకి ఎన్నో అనుమానాలు ఉన్నాయని, సీసీ కెమెరాల ఫుటేజీని బయట పెట్టాలని ఆకుటుంబాన్ని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆదుకోవాలని పనిమనిషి ఆత్మహత్యపై జ్యూడిషల్ విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్,మండల మాజీ అధ్యక్షులు గుంటుపల్లి సత్యం,పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజు నరేష్, నాయకులు భానుచందర్,మల్లేష్ గౌడ్,ఆలేటి కర్ణ, గోపగాని ప్రసాద్, శివరాత్రి శ్రీశైలం,కర్రె శ్యామ్, సంద ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక మండల అధ్యక్షులుగా సింగం కృష్ణ





సంస్థాన్ నారాయణపురం,జూన్14,(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని విలేకరులు పాల్గొని శ్రీ మార్కండేశ్వర దేవస్థానంలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు.ఈ ప్రెస్ క్లబ్ కు గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ రేవనపల్లి బుగ్గ రాములు,నూతన అధ్యక్షులుగా సింగం కృష్ణ,ఉపాధ్యక్షులుగా - గజం శ్రవణ్ కుమార్,చిలువేరు జంగయ్య,చిలుకూరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా%-%బోయ అనిల్ కుమార్,కోశాధికారిగా:సోమన బోయిన కృష్ణ కుమార్ యాదవ్,కార్యదర్శులు:రాచకొండ లింగస్వామి,ఉప్పగుల గిరి గౌడ్,సభ్యులుగా చిలువేరు సైదులు దువ్వ నవీన్,చిలుకరాజు లింగస్వామి,చిలువేరు మురళి,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు సింగం కృష్ణ పత్రికా ముఖంగా మాట్లాడుతూ జర్నలిస్టులు గ్రామీణ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం పేద ప్రజల వెంట ఉంటూ సమస్యలను పరిష్కరించే దిశలో ప్రయత్నం చేస్తూ ముందుకు సాగుతున్న జర్నలిస్టులను ఆదరించాలని కోరారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ పాటు పడతారని ఈ సందర్భంగా తెలియజేశారు.


# కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత



ఆత్మకూర్(ఎం) జూన్ 14(నిజం చెపుతాం) కూరెళ్ళ గ్రామంలో యువకుడు ఆవనగంటి నరేష్ మరణించారు.కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో కూరెళ్ల తాజామాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య ఆధ్వర్యంలో 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎరుకల స్వామి గౌడ్,గడ్డం అశోక్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం,కాంగ్రెస్ గ్రామ శాఖ కార్యదర్శి, గానగాని శ్రీనివాస్ నాయకులు నెమ్మాని బిక్షం,భాషబోయిన, యాద మల్లయ్య పాండు,నరేష్ శంకరయ్య బుగ్గయ్య బూరుగుభాషయ్య,నర్రముల నరసయ్య జంజీరాల సోమయ్య, ఆవనగంటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం...

**- ప్రభుత్వ పాఠశాలలోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు.**
**- జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మధు.**




నేరేడుచర్ల, జూన్ 14 (నిజం చెపుతాం న్యూస్):ప్రభుత్వ పాఠశాలలోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాఠ్యాంశాలను బోధించడంతో పాటు అన్నీ సౌకర్యాలను కల్పిస్తున్నట్లు నేరేడుచర్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అన్నారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి ఫలితాలో 100శాతం ఉత్తీర్ణత సాధించామని, విద్యార్థులకు కావాల్సిన సకల సదుపాయాలతో పాటు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. తమ పిల్లను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. బడిబాట కార్యక్రమానికి విశేష స్పంధన వస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రషీద్ ఖాన్, జానయ్య, చందమల్ల వెంకన్న, సిబ్బంది వెంకటేశ్వర్ల, మంగమ్మ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి జావిద్.**

నేరేడుచర్ల, జూన్ 14 (నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మండల పరిధిలో నూతనంగా పట్టాపాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఏఓ జావిద్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 5 వ తేదీ వరకు పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులు, గతంలో పాస్ పుస్తకాలు వచ్చి రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోని రైతులు అర్హులను తెలిపారు. ఈనెల 19 వతేదీలోపు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్ జీరాక్సుతో పాటు దరఖాస్తు ఫారం నింపి స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఇవ్వాలని కోరారు.

# పాలన చేతకాక... ప్రజల దృష్టి మరల్చడానికే ఏసీబీ నోటీసులు

**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దాసరి లవలేష్**



సంస్థాన్ నారాయణపురం,జూన్14,(నిజం చెపుతాం):బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మరోసారి ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దాసరి లవలేష్ తీవ్రంగా ఖండించారు.నోటీసుల పేరుతో కాలయాపన చేస్తూ 6 ఆరు గ్యారంటీల అమలను పక్కన పెడదామనుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్నాలను చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.గతంలో ఏసీబీ అధికారులు కేటీఆర్ ను సుదీర్ఘంగా విచారించి తేల్చలేకపోయారని ఆయన గుర్తు చేశారు.ఫార్ములా-ఈ రేస్ లో ఎలాంటి అవినీతి జరగలేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీలను అమలుచేయక మోసం చేస్తున్నారని విమర్శించారు.రేవంత్ రెడ్డి మిస్ వరల్డ్ పోటీలతో ప్రపంచ వ్యాప్తంగా హైదరాబాద్,భారతదేశ ప్రతిష్టను దిగజార్చిందని మండిపడ్డారు.హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ రేస్ నిర్వహించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ నగరానికి ప్రత్యేక ఖ్యాతి లభించడంతో పాటు రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులకు మార్గం సుగుమం చేసిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఏనుగుల మోహన్ 10 వ వర్ధంతి సభ

**-కామ్రేడ్ ఏనుగుల మోహన్ నేటికీ ప్రజల హృదయాలలో చిరంజీవి గానే ఉన్నాడు**
**-వర్ధంతి సభ లో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ,ఏ ఐ కె ఎంఎస్ నాయకులు**



యాదగిరిగుట్ట,జూన్14(నిజంచెపుతాం) ఏ ఐ కె ఎం ఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ ఏనుగుల మోహన్ 10 వర్ధంతి వేడుకలు శనివారం యాదగిరిగుట్ట మండలం కమటం గూడెంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్దన్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పీడిత ప్రజల హృదయాలలో నేటికీ చిరంజీవిగా నిలిచిన కామ్రేడ్ ఏనుగుల మోహనన్న నేటికీ ప్రజా ఉద్యమాలలో, గుండెల్లో నేటికీ సజీవంగానే, చిరంజీవిగా నే నిలిచాడని,కామ్రేడ్ మోహనన్న ఎంచుకున్న, నమ్మిన నూతన ప్రజాస్వామిక విప్లవం ను పరిపూర్తి చేయకుండా ప్రజలకు విముక్తి లేదని,ప్రజలకు అనుగుణమైన ప్రత్యామ్నాయ సమాజాన్ని నిర్మించడం అసాధ్యమని,అందుకే ఈ దేశ ప్రజలకు విప్లవం అనేది అత్యంత అవసరమని, విప్లవం ప్రజలకు సదా వెలుగునిస్తూనే ఉంటుందన్నారు. అంతకుముందు కామ్రేడ్ మోహన్ చిత్రపటానికి కుటుంబ సభ్యులు,పార్టీ రాష్ట్ర, జిల్లా,మండల నాయకులు పూలమాలలు వేసి, సంతాప సూచకంగా 2 నిమిషాలు మౌనం పాటించి విప్లవ జోహార్లు తెలిపారు.అనంతరం జరిగిన వర్ధంతి సభ లో నాయకులు మాట్లాడుతూ,కామ్రేడ్ మోహన్ మొదటి నుంచి చివరి వరకు ఆలేరు విప్లవోద్యమం లో ఆపద సాపద కాలంలో అలుపెరగని పోరు సాగించాడని,కుటుంబం కంటే ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని భావించిన కామ్రేడ్ మోహనన్న విప్లవ పోరాట బావుటా ను రెపరెపలాడిస్తూ విప్లవంలో సాగిపోయాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,పీ ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు ఆర్.సీత,ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు సోమయ్య, జిల్లా అధ్యక్షుడు అడవయ్య, ప్రధాన కార్యదర్శి బెజాడి కుమార్, రాజయ్య, పద్మ, సుదర్శన్, సిద్దేశ్వర్, శ్రీకాంత్, ఇక్కిరి శ్రీను,బర్మ బాబు, ఇంజ శీను, మాజీ సర్పంచ్ సమరసింహారెడ్డి, సుగుణమ్మ, రాఘవరెడ్డి, కుమార స్వామి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల కోసం ఎవరు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వకుండా : తాషిల్దార్ దేశ్య నాయక్



తుర్కపల్లి, జూన్ 14(నిజం చెపుతాం) : కొత్త గా ఇస్తున్న రేషన్ కార్డుల కోసం ఎవరు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వకుండా రేషన్ కార్డు పొందవచ్చును అని,రేషన్ కార్డు వాకలసిన వారు చేయాల్సింది ఒకటే అని... వారు పేరు రేషన్ కార్డు లో లేకుంటే మీ కుటుంబ రేషన్ కార్డు లో చేరడానికి మరియు ప్రత్యేక కార్డు కావాలంటే మీకు గతంలో ఉన్న కార్డు నుండి తొలగించు కొనుటకు మీ సేవ ద్వారా అప్లై చేసుకుంటే చాలు మరియు కొత్త రేషన్ కార్డు కు అప్లై చేసుకుంటే 3 రోజులో మీకు రేషన్ కార్డు వస్తుంది... ఇందులో ఎవర్ని సంప్రదించాల్సిన అవసరం లేదు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదు... దయచేసి ఎవరికైనా ఎలాంటి ఇబ్బందులు ఉన్న తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు తాషిల్దార్ దేశ్య నాయక్.

# కరెంటు షాక్‌తో పాడి గేదె మృతి...



తుర్కపల్లి, జూన్ 14(నిజం చెపుతాం) : కరెంటు షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆకుల యాదగిరి కి చెందిన పాడి గేదే మేస్తున్న సమయంలో కరెంటు స్తంభానికి ఉన్న వైరు తెగిపడి ఫినిషింగ్ వైర్ పై పడటంతో పాడి గేదెకు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. పాడి గేదపై ఆధారపడి జీవించే నిరుపేద కుటుంబానికి తీవ్ర నష్టం వాటిల్లిందని, సుమారు 1,50,000 పాడి గేదె మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు.

# వంద రోజుల కార్యక్రమంలో భాగంగా విజయవంతంగా నిర్వహిస్తున్న మున్సిపాలిటీ అధికారులు

**హుజూర్ నగర్ జూన్ 14 నిజం చెపుతాం న్యూస్**



పారిశుద్ధ్యం పరిశుభ్రత 100 రోజుల కార్యక్రమం లో నీ విజయవంతంగా నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారుల కి అభినందనలుమాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డిలి మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారాలతో హుజూర్నగర్ మున్సిపాలిటీలో అన్ని విభాగాలు సమన్వయంతో ప్రజలకు అందుబాటులో ఉండడం జరుగుతుందితెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి పారిశుద్ధ కార్యక్రమం హుజూర్ నగర్ మున్సిపాలిటీలో అన్ని వార్డులలో వంద రోజులు ప్రజలకి అవగాహన కల్పిస్తూ రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని అన్ని వార్డులతో పాటుగా మూడో వార్డులో ఎన్జీవోస్ కాలనీ, గణేష్ నగర్,చైతన్య కాలనీలలోలి మురికి కాలువల్ని శుభ్రపరుస్తూ అలాగే క్రిమి కీటకాలు,దోమల నివారణకి పిచ్చి చెట్లు తొలగించి ఫాగింగ్ చేపిస్తున్నటువంటి అధికారులకి అభినందనలు తెలియజేసి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సాయంత్రం ఇన్స్పెక్టర్ అశోక్ వార్డ్ ఆఫీసర్ అశోక్ జవాన్ వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# డ్రైనేజీ పూడిక తీశారు మరమ్మతులు మరిచారు



హుజూర్ నగర్ జూన్ 14 నిజం చెపుతాం న్యూస్హుజూర్ నగర్ పట్టణంలోని 17వ వార్డ్ లింగలిరి రోడ్డు నుండి పీర్లచవిడి కి వచ్చే దారి ప్రమాదకరంగా మారిందని పరుమార్లు మున్సిపాలిటీ కమిషనర్ కి బజార్ ప్రజలు ఎన్నోసార్లు చెప్పిన పట్టించుకోని వైనం మూలమలుపు ప్రమాదంలో డ్రైనేజీ పూడిక తీశారు కానీ మరమ్మతులు మరిచారు ప్రమాదవశాత్తు జరగరానిది జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు ఈ మూలమలుపు నుండి ఎన్నో వాహనాలు మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కు మేళ్లచెరువు లింగగిరి సర్వారం గ్రామాలకు రోజుకు ఎన్నో వేల మంది జనాలు రాకపోకలు నడుస్తుంటాయి ఈ చిన్న సమస్య ప్రాణానికి ప్రమాదం గా మారింది ఈ సమస్య వీలైనంత త్వరగా సంబంధిత మున్సిపాలిటీ అధికారులు వెంటనే మరమ్మతులు చేయించి ఎటువంటి ప్రమాదం జరగ ముందే చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు

# కండక్టర్ నిజాయితీకి మెచ్చుకున్న ప్రయాణికురాలు

నేరేడుచర్ల,జూన్ 14(నిజం చెపుతాం న్యూస్):13/06/25 శుక్రవారం నాడు కోడ్ 12 డ్యూటీ బస్ నెం.%ఋ05 ఖూ 5279హ%హమిర్యాలగూడలో ఎక్కిహచిల్లేపల్లి లో దిగిన ఒక ప్రయాణికురాలు సీటులో తన సెల్ఫోన్హ₹ 1320/- లు గల పర్సు మరచిపోయినది.డ్యూటీలో ఉన్న కండక్టర్హ.వెంకటేశ్వర్లు ఇ.175554 గమనించి వాటిని స్వాధీనము చేసికొని నిజాయితీగా ఫోను ద్వారా ఆ ప్రయాణికురాలికి విషయం వివరించి నేడు తేదీ 14/06/25 శనివారం నాడు మిర్యాలగూడ బస్టాండ్ విచారణ కేంద్రం వద్ద సెల్ ఫోన్హర్సును అందచేయడం జరిగింది.





# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇంట్లో పనిమనిషి ఆత్మహత్య

**-అప్పుల బాధ తాళలేక ఉరేసుకున్న రవి**



యాదగిరిగుట్ట,జూన్14(నిజంచెపుతాం) అప్పుల బాధ తాళలేక ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇంట్లో పనిచేస్తున్న వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. యాదగిరిగుట్ట సీఐ భాస్కర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామానికి చెందిన గంధమల్ల రవి కుటుంబ సభ్యులతో యాదగిరిగుట్ట పట్టణంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇంట్లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు.ప్రవేటు బ్యాంకులో ఇంటి లోను తీసుకుని సమయానికి చెల్లించకపోవడంతో సంబంధిత బ్యాంకు వారు నోటీసులు ఇచ్చారు.ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా మనస్థాపానికి గురై శుక్రవారం.రాత్రి 10 గంటల సమయంలో ఎమ్మెల్యే ఇంట్లోని నాలుగవంతస్తులో రేకుల గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# తడి చెత్త- పొడి చెత్తను వేరు చేసే విధానాన్ని చూపిస్తున్న దృశ్యం

**-మున్సిపల్ కమీషనర్ అశోక్ రెడ్డి.**

నేరేడుచర్ల, జూన్ 14 (నిజం చెపుతాం న్యూస్): పారిశుధ్య పరిరక్షణ కోసం ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని నేరేడుచర్ల మున్సిపల్ కమీషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు. 100 రోజుల ప్రణాలిక కార్యక్రమంలో భాగంగా 13వ రోజు శనివారం మున్సిపాలిటీలోని 4వ వార్డులో తడి చెత్త- పొడి చెత్త వేరుచేసే విధానం, ఎరువు తయారీ, డెంగ్యూ, మలేరియాపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ తీశారు. మురుగు కాల్వలలో పూడిక తీయించి దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చేయించారు. నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు, వీధి వ్యాపారుల సీఐజీ గ్రూపులుగా ఏర్పాటు చేయుటకు మెప్మా, ఆర్పీలు సర్వే నిర్వహించారు. వాటర్ ట్యాంకుల ద్వార సరఫరా చేసే నీటిని క్లోరిన్ పరీక్షలు చేశారు.



కార్యక్రమంలో మున్సిపల్, వార్డు అధికారులు, ప్రజాప్రతినిధులు, సమభావన సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

# నూతన వందన గ్రాండ్ హొటల్ ప్రారంభం





**- వందన గ్రాండ్ యజమాని మైపాల్ రెడ్డి,**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 14(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక న్యాయవాదుల సంస్థ ఎదురుగా మైపాల్ రెడ్డి,జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన వందన గ్రాండ్ అండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను నిర్మించారు. శనివారం మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తే ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన వందన రెస్టారెంట్ హొటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భువనగిరి పట్టణ కేంద్రంలో ప్రజలకు, ప్రయాణికులకు అందుబాటులో ఈ కొత్త ఏర్పాటు చేసిన వందన గ్రాండ్ రెస్టారెంట్ హొటల్ ని ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఉందని అనంతరం హొటల్ యజమానులు మైపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డికి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్,తంగళ్ళపల్లి రవికుమార్,మాజీ కౌన్సిలర్ బలరాం, కుక్కదువ్వ సోమయ్య, కైరం కొండ వెంకటేష్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహ స్వామి,రమేష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నరసింహారెడ్డి, సాబర్ కార్ వెంకటేష్,స్థానిక న్యాయవాదులు,వివిధ పార్టీల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 16న టోల్ గేట్ వద్ద జరిగే రాస్తారోకోను జయప్రధం చేయాలి

నేరేడుచర్ల, జూన్ 14 (నిజం చెపుతాం న్యూస్): స్థానిక వాహనదారులకు ఉచిత ప్రయాణః కల్పించుకండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న టోల్గేట్ యాజమాన్య వైఖరికి నిరసనగా ఈనెల 16న చిల్లేపల్లి టోల్ గేట్ వద్ద జరగనున్న నిరవధిక రాస్తారోకోను పార్టీలకు అతీతంగా కలిసి జయప్రధం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ దనుంజయనాయుడు, సీపీఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, బీఆర్ఎస్ నాయకుడు రాపోలు నవీన్ కుమార్, టీడీపీ మండలాధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య, జనసేన జిల్లా అధ్యక్షుడు సరికొప్పుల నాగేశ్వరావులు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో జరిగిన వవిధ రాజకీయ పక్షాలు, ప్రజా సంగాల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక చోట్ల టోల్గేట్ పరిధిలోని 20 కిలోమీటర్ల వరకు వాహనదారులకు ఉచిత ప్రయాణం కల్పించాల్సి ఉండగా నేటి యాజమాన్యం అందుకు విరుద్ధంగా ప్రవర్తింస్తుందని విమర్శించారు. వారు అవలంబిస్తున్న విధానాలకు నిరసనగా చేపట్టే రాస్తారోకోలో వాహనదారులు, ప్రజా



ప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతంచేయాలని కోరారు. సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఎమార్పీఎస్ మండలాధ్యక్షుడు యడవల్లి అరుణ్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, యడవల్లి వెంకటకృష్ణ, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు భరత్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే

భద్రాచలం జూన్ 14( నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చర్ల మండలం, దేవరపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి మంజూరు పత్రాలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.వారి సొంతఇంటికలనెరవేరుతున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి,కి, ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కకి, రెవెన్యూ శాఖ మంత్రి వర్యులుపొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోమండల అధికారులు, మండల





నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ విజయం కోదాడ ఆధ్వర్యంలో సన్మాన, పంపిణీ కార్యక్రమాలు

కోదాడ, జూన్ 14 ( నిజం చెపుతాం ) వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ విజయం కోదాడ వారు నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా డాన్ టు దస్క్ ఇంచార్జ్ అంచూరి శ్రీనివాసరావు, ఐపిసి లక్ష్మీనారాయణ లు పాల్గొని సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద సిమెంట్ బెంచీలు, మరియు యర్రవరం శ్రీ బాల ఉగ్ర నరసింహ స్వామి క్షేత్రానికి గరుక స్తంభం, మరియు వాసవి మానో సేవ మానసిక వికలాంగుల ప్రారంభదశ కిట్టు, పేద విద్యార్థులకు నోట్ బుక్స్ ల పంపిణీ, రైతులకు, సైనికులకు ఘన సన్మాన పంపిణీ కార్యక్రమాలను వారి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ విజయం కోదాడ వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నటువంటి అంచురి శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే యర్రవరం బాల ఉగ్ర నరసింహ స్వామి దివ్య క్షేత్రానికి గరుక స్తంభంను సోమిశెట్టి కనకం జ్ఞాపకార్థకంగా దాతలు అయినటువంటి సోమిశెట్టి వెంకటేశ్వర్లు కు వాసవి క్లబ్ విజయం కోదాడ వారు ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలా మరెన్నో





కార్యక్రమాలు మీ సహకారంతో క్లబ్ ద్వారా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి. పైడిమర్రి సతీష్, జెడ్ సి. గుండా ప్రవీణ్ కుమార్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ జల్లా జనార్దన్ రావు, సెక్రటరీ సోమిశెట్టి సతీష్, కోశాధికారి కనుమర్లపూడి శ్రీహరి, ఆర్మీ జవాన్ నాగరాజు, రైతు సాయి శర్మ, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో టి.డబ్ల్యూ.జే.ఎఫ్ తృతీయ జిల్లా మహాసభలు

**- రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి**

భద్రాచలం జూన్ 14 (నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చర్ల/ భద్రాచలం : జూలై 12,13 తేదీలలో భద్రాచలం పట్టణంలో టిడబ్ల్యూజేఎఫ్ తృతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ కర్ర అనిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం చర్ల మండల కేంద్రంలో జరిగిన తృతీయ మహాసభల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించే తృతీయ మహాసభల సందర్భంగా 12వ తేదీన జర్నలిస్టులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏకైక జర్నలిస్ట్ యూనియన్ టిడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి జర్నలిస్టులకు అండగా నిలిచి జర్నలిస్టుల హక్కులను సాధించిందన్నారు.భద్రాచలంలో ఘనంగా నిర్వహించనున్న తృతీయ మహాసభల విజయవంతనికి యూనియన్ సభ్యులతో



పాటు, ప్రతి ఒక్కరు తమ వంతుగా సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పూదోట సూరిబాబు, కోశాధికారి దొడ్డి హరినాధ వర్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు డి రవికుమార్,జిల్లా సహాయ కార్యదర్శి శీరపు సాయి సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామదేవతలకు తృతీయ వార్షికోత్సవం

గరిడేపల్లి జూన్ 14 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండలం కోనాయి గూడెం గ్రామంలో శ్రీ కనకదుర్గ, అంకాలమ్మ, పోతురాజుల దేవాలయం తృతీయ వార్షికోత్సవం కనుల పండుగ శనివారం నిర్వహించినైనది. ఉదయం సుప్రభాత సేవ గణపతి పూజ, పుణ్యాహవాచనం, మండపారాధన, అమ్మవార్లకు శ్రీ, దుర్గ సూక్తుములచే అభిషేకము పుష్పార్చన, నీరాజనం, మంత్రపుష్పం నిర్వహించనైనది. ఇట్టి కార్యక్రమంలో మహిళా భక్తులు బోనాలతో దేవాలయ ప్రాంగణానికి విచ్చేసి బోనాలు మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి దంపతులు దేవాలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు పిల్లలు పాల్గొన్నారు రాయప్రోలు శ్రీరామయ్య శర్మ ,





అన్నంబోట్ల ప్రణయ్ కుమార్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# రైతు రక్షణ పర్యావరణ హితమే లక్ష్యం గా నూతన విత్తన చట్టం రూపొందించాలి



**- విత్తన చట్టం ముసాయిదా చట్టం పై అభిప్రాయ సేకరణ లో**
**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

పాలేరు జూన్ 14 ( నిజం చెపుతాం న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించే నూతన విత్తన చట్టం రైతులు రక్షణ పర్యావరణ హితం ప్రధాన లక్ష్యం గా ఉండాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారుశనివారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో రాష్ట్ర విత్తన చట్టం ముసాయిదా పై అభిప్రాయ సేకరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డి, సభ్యులు భూమి సునీల్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి, నల్లమల వెంకటేశ్వరరావు జిల్లా వ్యవసాయ అధికారులు పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశం లోనే విత్తన భాండాగారం ఉందని కానీ కంపెనీలకు విత్తనోత్పత్తి చేస్తున్న రైతులకు రక్షణ లేదు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక కోటి 25 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతా ఉంటే 20 లక్షల క్వింటాలు విత్తనాలు అవసరం ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర అవసరాలకు మించి విత్తనాలు తయారీ ఉత్పత్తి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు. అనేక సంవత్సరాల నుంచి సమగ్ర విత్తన చట్టం లేకపోవడం మూలంగా లక్షల ఎకరాల్లో పంటలు నకిలీ విత్తనాల వల్ల దెబ్బతిని రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని నకిలీ విత్తనాలు నియంత్రణ కోసం సమగ్ర విత్తన చట్టం రూపొందించాలని అన్నారు. ఒకనాడు రైతు తన పంట ఉత్పత్తి నుంచి విత్తనాలు తయారీ నుంచి 1990 వరకు ప్రభుత్వాలు విత్తనాలపై ఆధారపడి వ్యవసాయం ముందుకు సాగితే 1991 తర్వాత బౌల్ జాతి కంపెనీల ప్రవేశంతో విత్తనాలు తయారీ మొత్తం కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిందని రైతులు నష్టపోతే నష్టపరిహారం పొందే అవకాశం కూడా లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వాలు నకిలీ విత్తనాలు విక్రయదారులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని పిడి యాక్ట్ నమోదు చేస్తామని ప్రకటించడమే తప్ప ఆచరణలో కఠిన నిబంధనలు లేవని గత పది సంవత్సరాల కాలంలో 991 కల్తీ విత్తనాల కేసులు నమోదైతే ఎంతమంది మీద పీడి యాక్ట్ నమోతు యిందో వివరాలు కూడా లేవని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా గా పేరు రావాలంటే విత్తనోత్పత్తి రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల ప్రయోజనాలు పర్యావరణం నూతన విత్తన చట్టం రూపొందాలని చట్టం ఎంత పకడ్బందీగా రూపొందించిన అమలు చేసే అధికారులు నిర్లక్ష్యంతో నీరుగారి పోతుందని నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులు ఫిర్యాదు చేస్తే పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ, ఫిర్యాదులు కూడా స్వీకరించడం లేదని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఆహార పంటలు వాణిజ్య పంటలతో పాటు ఉద్యానవన శాఖ పరిధిలోని పంటలను కూడా సమగ్ర విత్తన విధానంలో భాగం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పామాయిల్ తోటల్లో వస్తున్న ఆఫ్ టైం మొక్కలు రైతులు ఆదాయాల గండికోడుతున్నాయని అన్నారు. మొక్కజొన్న విత్తన కంపెనీలు తమ ఎజెంట్ లు ద్వారా ఇష్టానుసారం వ్యవహరిస్తు రైతులకు డబ్బులు చెల్లించకుండా మోసపూరిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాల సమస్య తలెత్తినప్పుడు వ్యవసాయ శాఖ తక్షణమే స్పందించి సకాలంలో కల్తీ నిర్ధారణ చేయాలని రైతు నష్టపోయిన ఆదాయాన్ని పరిగణలోకి తీసుకొని నష్టపరిహారాన్ని తక్షణమే అందించే విధంగా జిల్లా కలెక్టర్ చైర్మన్గా కమిటీ ఉండాలని సివిల్ కోర్టులు వినియోగదారాల ఫోరం అధిక సమయం వల్ల రైతులు సకాలంలో న్యాయం పొందలేకపోతున్నారని ఫాస్ట్ ట్రాక్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. జాతి కంపెనీల నుంచి రైతులను రక్షించేందుకు కఠినమైన చట్టాలు ఉండాలని అందుకు తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తున్న నూతన విత్తనసట్టం దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ రైతు సంఘాల ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు తోపాటు రైతులు వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ, పాశంగులపాటి చలపతిరావు, బేగ్ రోషన్, రాజేష్ , ఇమ్మడి గోపాలరావు, రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# మాయ మాటలతో పేదలను మోసం చేసే.. కాంగ్రెస్ పార్టీ మాకొద్దు..

**- రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ని ఓడించ డ మే... బిఎస్పీ ధ్యేయం..**
**- ఎన్నికల ఎత్తుగడలో భాగంగానే ఇందిరమ్మ ఇళ్ల పంపకాలు..**
**- ఇందిరమ్మ ఇళ్ల లిస్టులో పారదర్శకతలేదు... బీఎస్పీ మండల అధ్యక్షులు కొండ చరణ్**





చర్ల జూన్ 14( నిజం చెపుతాం) మాయ మాటలతో మండల ప్రజలను ఇక మోసం చేయలేరని బిఎస్పి కి ప్రజలు అధికారం ఇవ్వడం ద్వారానే చర్ల మండల ప్రాంతం అభివృద్ధి జరుగుతుంది బిఎస్పీ మండల అధ్యక్షులు కొండా చరణ్ అన్నారు శనివారం బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశం పార్టీ సీనియర్ నాయకులు సామల ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చర్ల గ్రామస్తులైన చీపురు మణికంఠ, అంకాల లక్ష్మణరావు లను పార్టీ మండల అధ్యక్షులు కొండా చరణ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీలోకి వీరు రావడం సంతోష్ కరమైన విషయమని కచ్చితంగా పార్టీ ఈ కుటుంబాలకు అండగా ఉంటుందని తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ చర్ల మండలాన్ని చర్ల మండల ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు ఎన్నికల్లో ఎన్నో ప్రజల బాలు పలికారని ప్రజలను మాయ మాటలతో మభ్య పెట్టారని అన్నారు కొరెగడ్డ నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పటివరకు ఇవ్వలేదనీ వరద బాధితులకు ఐదు సెంట్ల ఇళ్ల స్థలాలు ఇప్పటివరకు ఇవ్వలేదనీ చర్లలో డిగ్రీ కాలేజీ ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదనీ మెడికల్ కాలేజీ ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదనీ వద్దిపేట లిఫ్ట్ ఇరిగేషన్ ఇప్పటివరకు నిర్మించలేదనీ చర్ల మండల కేంద్రంలో అదనపు ట్యాంకు నిర్మాణం పూర్తి కాలేదనీ పూర్తిస్థాయిలో పోడు భూములకు పట్టాలు ఇవ్వలేదనీ వలస ఆదివాసులకు ఎస్టి క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇవ్వలేదనీ ఈత వాగు హై లెవెల్ బ్రిడ్జి నిర్మించలేదని ఫైర్ స్టేషన్ నిర్మిస్తామని ఇప్పటివరకు లేదని వరదల విపత్తు రక్షణ కొరకు ప్రభుత్వమే లాంచీలను కొని ఏర్పాటు చేస్తామని ఇప్పటివరకు చేయలేదనీ అన్నారు యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదని 4వేల రూపాయల పింఛను ఇవ్వలేదని అన్నారు చర్ల మండల ప్రాంతానికి ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని కాంగ్రెస్ నెరవేర్చలేదని గుర్తు చేశారు ఇంకెన్నాళ్లు ప్రజల్ని మాయమాటలతో మభ్యపెడతారని ప్రశ్నించారు ఎన్నికల ఎత్తుగడలో భాగంగానే ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ మొదలుపెట్టారని ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక లిస్టు పారదర్శకంగా లేదని నిజమైన అర్హులకు మొదటి దఫా లిస్టులో పేర్లు రాలేదని తెలిపారు అధికార పార్టీ అండదండలతో అర్హత లేని వాళ్ళు ఇంద్రమ్మ ఇల్లు పొందారని ఆరోపించారు రానున్న సంస్థ గత ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఇదే రకంగా వ్యవహరిస్తారని ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని తెలిపారు చర్ల మండలం ప్రాంతం అభివృద్ధి జరగాలంటే బీఎస్పీకి ప్రజలు అధికారం ఇవ్వాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పార్టీ కార్యదర్శి కొండా కౌశిక్ పార్టీ నాయకులు గోగికార్ రామ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# చీమలపాడు ఇసుక సొసైటీ నుండి.. కొయ్యూరు సభ్యులను తొలగించాలి

**- జిల్లా కలెక్టర్. ఐటిడిఓకు గ్రామస్తుల వినతి**





చర్ల జూన్ 14 (నిజం చెపుతాం ) చీమలపాడు సొసైటీ నుండి కొయ్యూరు గ్రామానికి చెందిన సభ్యుల ను తొలగించాలని చీమలపాడు ఇసుకరేచి పనులు సక్రమంగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్. ఐటిడిఏ పిఓ చర్యలు తీసుకోవాలని చీమలపాడు సొసైటీ సభ్యులు పత్రికా ప్రకటనలో కోరారు చర్ల మండలం పరిధిలో ఉన్న కొయ్యురు గ్రామ పంచాయతీ లో రెండు ఇసుక రిచ్ లు డి సిల్టింగ్ పేరు తో ఆదివాసీ మహిళా సొసైటీ ఇసుక రిచ్ లు ప్రభుత్వం జిల్లా అధికారులు ఆదేశాలు తో ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా కొయ్యురు గ్రామం పేరుతో సారాలమ్మ ఆదివాసీ మహిళా ఇసుక సొసైటీ 2021 సంవత్సరం లో ఏర్పాటు చేయడం జరిగింది, చీమలపాడు గ్రామం సిర్రాజు ఆదివాసీ మహిళా ఇసుక సొసైటీ 2024 సంవత్సరం లో ఏర్పాటు చెయ్యడం జరిగింది. చీమలపాడు ఇసుక సొసైటీ పరిధిలో సుందరయ్య నగర్ గ్రామల ప్రజలు కీ సంబందించిన ఇసుక రిచ్ లో కొయ్యురు గ్రామనికి చెందిన వారిని సభ్యులు గా చేర్చినా వారిని తక్షణమే తొలగించి చీమలపాడు గ్రామ ఇసుక సొసైటీ నీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇసుక రిచ్ పనులు నిర్వహించలని జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐటిడిఏ పిఓ అధికారులు నీ వేడుకుంటు విజ్ఞప్తి చేస్తున్నా చీమలపాడు గ్రామ ఇసుక సొసైటీ సభ్యులు, కమిటీ పేర్కొన్నారు. జిల్లా సహకార సొసైటీ అధికారులు వాస్తవాలు తెలుసుకొని చీమలపాడు ఇసుక సొసైటీ కీ సంబంధం లేని కొయ్యురు గ్రామ సభ్యులు నీ తొలగించాలని పత్రికల ద్వారా ప్రకటనలో వేడుకొన్నారు

# తనను నమ్ముకున్న వారికి న్యాయం చేసే నాయకుడు



పాలేరు జూన్ 14 ( నిజం చెపుతాం న్యూస్ )అన్న అంటే నేనున్నానంటూ ఆదుకునే ప్రజా సేవకుడునిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్న మనందరి ఆత్మీయ బంధువు పొంగులేటి శ్రీనివాసరెడ్డిఒక్క ఖమ్మం జిల్లాలోనే కాదు రాష్ట్రంలో నే ఈపేరు తెలియని వారు ఉండరు.రాష్ట్రంలో కీలక మంత్రి గా ఉండి కూడా తన సొంత నియోజకవర్గం పాలేరు లో నిత్యం పర్యటిస్తూ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో పాటు కార్యకర్తల కుటుంబం లో ఏదైనా శుభ,అశుభ కార్యక్రమం జరిగితే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి యోగ క్షేమాలు అడిగే నాయకుడు మన మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఒకపక్క ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందిస్తునే తన వంతుసాయం గా పి ఎస్ ఆర్ ట్రస్టు ద్వారా జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న మంచి మనిషి. అందరిని ఆప్యాయంగా అన్న,అక్క అంటూ పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్న మన నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి. నియోజకవర్గానికి 18 నెలల్లోనే వేల కోట్ల రూపాయలు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేయిస్తున్న నాయకులు ఆయన నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తు పాలేరు ప్రజలకు పెద్ద కొడుకైనాడు. భూభారతి చట్టం,ఇందిరమ్మ ఇళ్ల ద్వారా రైతులు,పేదవారి కళ్ళలో ఆనందం నింపిన నాయకులు మన పొంగులేటి శ్రీనన్న.శ్రీనన్న అంటే ఒక భరోసా ఒక నమ్మకం, పాలేరు ప్రజల కోసం నిత్యం పరితపించే నాయకులు మన రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి. శ్రీనన్న లాంటి నాయకుడే తమకు కావాలని పాలేరు ప్రజల కోరిక.

# రే జింగ్ కాంట్రాక్టర్లతో ఆదివాసి గ్రామాల్లో.. గొడవలు..

**- పట్టాలు కడితేనే కోటీశ్వర్లు.. అనే వార్తల్లో నిజం లేదని సూచి ప్రశ్న..**
**- గడిచిన పదేళ్లలో ఎంతమంది కోటీశ్వరులు అయ్యారు బ్యాంక్ బ్యాలెన్స్ పరిశీలించాలి**
**- గోండ్వానా సంక్షేమ పరిషత్.. రాష్ట్ర అధ్యక్షులు. పాయం.**



చర్ల జూన్ 14 (నిజం చెపుతాం)ఇసుక ర్యాంపుల పేరుతో ఆదివాసి గ్రామాలలో గ్రూపులుగా గొడవలు పెట్రేగిపోతున్నాయి. గోండ్వా నా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు. పాయం సత్యనారాయణ మండిపడ్డార మండల కేంద్రంలో శనివారం పూనెం వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ చర్ల మండలంలో ముఖ్యంగా కొయ్యూరు పంచాయతీ పరిధిలో గల ఇసుక ర్యాంపులలో రేజింగ్ కాంట్రాక్టర్ల అనాశిత ఆలోచనతో ఆదివాసి గ్రామాలలో ఆదివాసిలు రెండు గ్రూపులుగా విడిపోయి గొడవలు పెట్టుకునే పరిస్థితి దాపరిచిందని వీటన్నిటికీ మూల కారణం బడా ఇసుక కాంట్రాక్టర్లు మరియు మితి మీరిన రాజకీయ జోక్యం తో ఆదివాసులు చిన్న భిన్నం అవుతున్నారని ఆరోపించారు. షెడ్యూల్ ప్రాంత గోదావరి పరివాహక ప్రాంతాలైన బూర్గంపాడు నుండి ఏటూరు నగరం వరకు భద్రాచలం నుండి పేరూరు వరకు ఉన్నటువంటి ఇసుక ర్యాంపులలో బినామీ కాంట్రాక్టర్లతో ఆదివాసుల సహజ ఇసుక వనరులను పట్టణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. పట్టాలు కడితే ఆదివాసీలు కోటీశ్వరులు అవుతున్నారని వస్తున్న వార్తల్లో నిజం లేదని. గడిచిన పది సంవత్సరాలు కాలంలో ఇసుక ర్యాంపులు నడిచాయని అందులో ఎంతమంది కోటీశ్వరులు అయ్యారు వారి బ్యాంక్ బ్యాలెన్స్ ఇంటి స్థితిగతులను పరిశీలించాలని సూచించారు. రోజువారి అవసరాల కోసం పనిచేసిన వచ్చే డబ్బులను చూసి కోటీశ్వరులు అయ్యారని చెప్పడంలో నిజం లేదని సూటిగా ప్రశ్నించారు.. రేజింగ్ కాంట్రాక్టర్లకు వస్తాదు పలకటం ఏంటని అన్నారుప్రశాంతంగా ఉన్నటువంటి ఆదివాసి గ్రామాలలో ఇసుక ర్యాంపుల పేరుతో బంధుత్వాలను చూడకుండా గొడవలు జరుగుతున్నాయని దీనంతటి కారణం కొంతమంది స్వార్థపరుల ఆలోచనతో గొడవలు జరుగుతున్నాయని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ ఐటిడి పిఓ. స్పందించి గొడవలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కోరారు కార్యక్రమంలో ఇర్ప ప్రకాష్ సోడి సురేష్. ఎలగల చంద్రావు ముత్తవరపు జానకిరామ్ పాల్గొన్నారు..

# బోడ్లపాటి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

పాలేరు జూన్ 14 ( నిజం చెపుతాం న్యూస్) ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలో ఏ.బీ.ఎన్ హైదరాబాద్ సబ్ ఎడిటర్ బొడ్లపాటి శ్రీనివాస్ మరియు పి.సి.సి (ఏ.బీ.ఎన్) బ్యూరో బొడ్లపాటి పూర్ణచందర్ తండ్రి బొడ్లపాటి వెంకటేశ్వర్లు దశదిన కర్మలకు హాజరైన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్న ముఖ్య నాయకులు.సాధు రమేష్ రెడ్డి ,అంబటి సుబ్బారావు ,తమ్మినేని నవీన్ , తాతా రఘురాం ,సింగు రాజయ్య ,గింజీపల్లి గోపాల్ , పోలూరి రమేష్, నూతలపాటి వెంకటేశ్వర్లు,కుమ్మరి అంబేద్కర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ప్రపంచా రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదానం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 14 (నిజం చెపుతాం)ముస్లిం ఏక్తా కమ్యూనిటీ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సొసైటీ సభ్యులు, మెడికల్ కాలేజ్ విద్యార్థులు, ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేయడం జరిగింది.రక్తదానం చేసిన యువకులకు అభినయ, డాక్టర్ సమత ఆర్.ఎం.ఓ చేతులు మీదుగా విశిష్ట పత్రం అందజేశారు.సొసైటీ అధ్యక్షులు షేక్ ముజాహిద్ సాజిద్ మాట్లాడుతూ.. ప్రతి యువకులు భయపడకుండా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు ఈరోజు మొదటిసారిగా రక్తదానం చేసిన ముకీం , భుమేష్, ముస్తఫా, మరియు ఇప్పటివరకు రక్తదానం చేస్తూనే ఉండే యువకులకు సొసైటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ స్థాపకులు అధ్యక్షులు షేక్ ముజాహిద్ , ఉ




పాధ్యక్షులు అబ్దుల్ సాజిద్,సోషల్ మీడియా ఇంచార్జ్ ఫాజిల్ హష్మీ, ముస్తఫా, షైబాజ్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మన్సూర్ రాకేష్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకుని ప్రజలు తమ కోర్టు కేసులను త్వరగా పరిష్కరించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 14 (నిజం చెప్పుతాం) శనివారం పట్టణంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా జడ్జి ఎస్. శ్రీవాణతో కలిసి ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేసులు సంవత్సరాలుగా కోర్టుల్లో పెండింగ్‌లో ఉండటం వల్ల ప్రజలు మానసికంగా, ఆర్థికంగా నష్టపోతున్నారని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలు రాజీకి వచ్చి త్వరితంగా న్యాయం పొందవచ్చని తెలిపారు. కోర్టు చుట్టూ తిరిగే అవసరం లేకుండా ప్రశాంతంగా జీవించవచ్చన్నారు. ఇటీవల జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాలు, నైతిక విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సమాచార శాఖ కళాజాత బృందాల ద్వారా గ్రామాలలో విస్తృత ప్రచారం చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, పలు క్రిమినల్, సివిల్, కుటుంబ తగాదాలు, భూ వివాదాలు, ఆస్తి గొడవలు వంటి కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీ పద్ధతిలో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. న్యాయవాదులు



ప్రజలను లోక్ అదాలత్‌కు ప్రోత్సహించాలన్నారు. అనంతరం, లోక్ అదాలత్ ద్వారా తమ విడాకుల కేసును పరిష్కరించుకున్న భార్యాభర్తలను కలెక్టర్, న్యాయమూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, అడిషనల్ ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నరేందర్, కోర్టు అధికారులు, న్యాయవాదులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి - ఆడే గజేందర్





**- తాడిత పీడిత వర్గాల నాయకుడు మైలారపు ఆడేల్లు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం - బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్‌బి**

బోథ్ జూన్ 14,(నిజం చెపుతాం న్యూస్ టుడే)ఆపరేషన్ కగార్ లో భాగంగా బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో చనిపోయిన బోథ్ మండలం పోచ్చేర గ్రామానికి చెందిన మైలారపు ఆడేల్లు అలియాస్ భాస్కర్ కుటుంబాన్ని బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ పరామర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు నిలబడి దాదాపు 33 సంవత్సరాలు అజ్ఞాతవాసం ఉంటూ దండకారణ్యంలో పేదలకు పోడు భూముల పంపిణీ, విద్య పై అవగాహన పెంచిన వ్యక్తి ఆడేల్లు అని పేర్కొన్నారు ఆయన మరణం తీవ్రంగా బాధించిందని కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని డిమాండ్ చేశారు అనంతరం వారి సోదరులకు ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తానని, తన వంతుగా ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి,ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేశ్వర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్%ు ్రాజు% డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, బోథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతన్న ,బోథ్ మాజీ ఎంపీటీసీ మహేందర్,బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి, బోథ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు ఇట్టేడి రాజు రెడ్డి,గాజుల పోతన్న, విజయ్ భాస్కర్ రెడ్డి, చెట్లపల్లి అనీల్, మోహమ్మద్, రవి ,గడ్డల నారాయణ,అబుద్, శివకాంత్, ప్రవీణ్, శేఖర్, గుండ్ల బోజన్న, నాగేందర్ ,అన్నమయ, వంశీ రెడ్డి, ప్రవీణ్ ,రాజేశ్వర్ రెడ్డి, ఆశిష్ రెడ్డి, రాజేశ్వర్, ఆశన్న, గంగారెడ్డి, ప్రభాకర్, నారాయణ, స్వామి, నవీన్, సాగర్, ప్రవీణ్, సుభాష్, గంగన్న, డి రాజేశ్వర్, రాము, సురేష్, కమల్, తిరుపతి, భూమేష్, నడిపి గంగయ్య, ఎం ప్రభాకర్, బి రాజు, కే నగేష్, క్రాంతి, కరుణాకర్, అనిల్, ఏం అడిల్లు, పి చిన్నయ్య, రంజిత్, డి రాజు, డి వినీత్, రాజేశ్వర్, యువ నాయకులు యండి సద్దాం, మౌలానా ,గజ్జెల అశోక్, సింగారి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ముధోల్ మాజీ శాసనసభ్యులు విఠల్ రెడ్డి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్14 (నిజం చెపుతాం)నియోజక వర్గ%శీ% లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలనీ దీని కొరకు అవసరం అయినా స్థలం ఉన్నది అని మరియు ఇదివరకే మంజూరు అయినా అర్లి బ్రిడ్జి ను రి శాంక్షన్, ( కొత్త ఇస్టిమెట్స్ తో ) అనుమతి ఇవ్వాలని అదే విధంగా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి పుణ్యక్షేత్రం లో ఇది వరకే మంజూరు అయినా 42 కోట్ల రూపాయిల పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం పనులు



ప్రారంభించలని, 2023 వర్ష కాలం లో అతి భారీ వర్షాల వల్ల నష్టం జరిగిన చెరువులకు సంబంధిత అధికారులు వాటి మారమ్మత్తు లకు ఇస్టిమేట్ చేసి పంపటం జరిగింది. వాటికీ నిధులు మంజూరు చేసి రైతులకు సహాయ పడాలని మరియు ముధోల్ నియోజకవర్గం అభివృద్ధి కి నిధులు మంజూరు చేయాలనీ కోరటం జరిగింది.

# విద్యుత్ షాక్ తో ఆవు మృతి !

జన్నారం , జూన్ 14 , (నిజం చెపుతాం న్యూస్): మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని సోనాపూర్ తండా గ్రామ శివారులోని లోతొర్రె మార్గ మధ్యలో గల రైతు సోయం సంగీత కు చెందిన ఆవు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది. సోనాపూర్ తండా శివారులోని పొలంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ కి తగిలి ఆవు అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు సోయం సంగీత తెలిపింది. ఆవు విలువ సుమారు 60 వేలకు పైగా ఉంటుందని ప్రభుత్వం స్పందించి తనకు ఆర్థిక సాయం అందించాలని కోరింది.



# సామూహిక అక్షరాభ్యాసాలు అక్షరాభ్యాసంలో పాల్గొనడం సంతోషంగా ఉంది...

ఇచ్చోడ జూన్ 14,(నిజం చెపుతాం న్యూస్) బజరహత్నూర్ మండలంలోని జాతర్ల గ్రామంలో గల శ్రీ నాగోబా వెంకటేశ్వర ఆలయం వద్ద సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ తరపున మాడగూడ, పార్డి , పట్నాపూర్ పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన సమూహిక అక్షరభ్యా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదిలాబాద్ ఎంపీ గోడెం నగేష్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ యాదవ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అక్షరాభ్యాసంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పిల్లలకు చదువుతో మంచి భవిష్యత్తు ఉందని, వారికి చదువు నేర్చుకోవడానికి మొదటి మెట్టు అని పిల్లల చదువు ప్రారంభానికి నాంది అని అన్నారు. చదువు ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పిల్లలు మంచి చదువు చదివి ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని




ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తరగతి గదిలోని విద్యార్థి భవిష్యత్తు బోథ్ ఎమ్మెల్యే

నేరడిగొండ జూన్ 14,(నిజం చెపుతాం న్యూస్ టుడే) నేరడిగొండ మండలంలోని విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోని నిర్మితమవుతుందని ఎమ్మెల్యే అనిల్ యాదవ్ మాట్లాడుతూ అన్నారు. నేరడిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాటకు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాములను అందజేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు ,పాఠశాల టీచర్స్, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి

ఇచ్చోడ జూన్ 14,(నిజం చెపుతాం న్యూస్ టుడే) ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్టీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ కుంరం కోటేశ్ మాట్లాడుతూ అన్నారు. శనివారం ఇచ్చోడ మండల కేంద్రంలో రంజాన్ పూర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మానానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలోఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరు లక్ష్మణ్, మైనార్టీ సెల్ చైర్మన్ ముస్తఫా, జహెద్, ప్రవీణ్, కలీం తదితరులు పాల్గొన్నారు.



# సరైన రోడ్డు సౌకర్యం కల్పించండి

తలమడుగు జూన్ 14( నిజం చెపుతాం ప్రతినిధి ) : తలమడుగు మండలం లచ్చంపూర్ గ్రామస్తులు శనివారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను నేరడిగొండ నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు గ్రామం లో రోడ్డు పరిస్థితులు దారుణంగా ఉన్నాయని ఊరు రాకపోకలు సాగించడానికి ముఖ్యమైన దేవాపూర్ నుండి లచ్చంపూర్ మీదుగా వాఘపూర్ వరకు రోడ్డు సరిగ్గ లేకపోవడం తో రాకపోకలకు చాలా ఇబ్బంది గురి అవుతున్నామని గ్రామస్తుల సమస్యను దృష్టిలో ఉంచుకొని వెంటనే రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే కు గ్రామస్తులు విన్నవించారు వారి సమస్య ను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే త్వరలోనే అధికారుల తో మాట్లాడి రోడ్డు సమస్య ను పరిష్కరిస్తానని హామీ ఇవ్వండి జరిగిందనీ వారు తెలిపారు ఎమ్మెల్యే ను కలసిన వారిలో లచ్చంపూర్ మాజీ సర్పంచ్ రాజేశ్వర్



బీసీ సంఘం మండలం నాయకులు మేకల రవికాంత్ తదితరులు ఉన్నారు

# ఎట్టకేలకు జన్నారం నూతన ఎఫ్డీఓ గా రామ్మోహన్ నియామకం

జన్నారం , జూన్ 14 , (నిజం చెపుతాం న్యూస్): మంచిర్యాల జిల్లా జన్నారం మండల నూతన ఎఫ్డీఓ గా ఎం.రామ్మోహన్ ను నియమిస్తూ రాష్ట్ర ముఖ్య అటవీశాఖ అధికారిణి సి.సువర్ణ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పది మంది సీనియర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లకు ప్రభుత్వ ఆదేశాల మేరకు పదోన్నతి కల్పించారు. ఈ పదోన్నతిలో భాగంగా రామ్మోహన్ కు రేంజ్ ఆఫీసర్ నుండి ఎఫ్డీఓ గా పదోన్నతి కల్పిస్తూ జన్నారం ఫారెస్ట్ డివిజనల్ అధికారిగా నియమించారు.విధి నిర్వహణ లో భాగంగా రామ్మోహన్ కు అడవులపై , వన్యప్రాణుల చట్టాలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తిగా మంచి పేరుంది.



# ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలి

**- పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలి**

**- ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కన్వీనర్ దిగంబర్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 14(నిజం చెపుతాం) ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ దిగంబర మాట్లాడుతూ రాష్ట్రంలో బస్ పాస్ ఛార్జీలు పెంచడం సరికాదుగతంలో 1150. రూపాయలు ఉంటే ఇప్పుడు 1400 వందలకు పెంచింది రాష్ట్ర ప్రభుత్వం. జిల్లా లో మారు మూల ప్రాంతాలనుండి చదువుకోడానికి విద్యార్థులు మండలాలకు అలాగే జిల్లా కేంద్రానికి వస్తుంటారు. ఇప్పటికే విద్యార్థులు బస్ పాస్ ఛార్జీలు కట్టలేక తల్లితండ్రుల పై ఒత్తిడి తెస్తుంది,ఆయన ఈ ప్రభుత్వం ఆర్టీసీ బస్ పాస్ చార్జీలను 20% పెంచడం సరికాదు అలాగే విద్యార్థుల పై ఒత్తిడి తీసుకురావడమే కాక విద్యార్థుల తల్లిదండ్రులు చెమట చిందించండి పూట గడవక ఇబ్బంది పడుతూ విద్యార్థుల భవిష్యత్తు చదువు ఆ విద్య అందుకోవడానికి విద్యార్థులని విద్యార్థుల తల్లిదండ్రులు చెమటోడ్చి పనిచేస్తూ విద్యార్థులను




చదువుల కోసం మండలాలలకి జిల్లా కేంద్రంలోకి పంపడం జరుగుతుంది ఇట్లాంటి పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బస్ పాస్ చార్జీలను తగ్గించాలని ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది లేని యడల పెద్ద ఎత్తున్న జిల్లాలో బస్లు నడవకుండా ఉ ద్యమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ జగన్ సభ్యుడు పాల్గొన్నారు..

# నూతన మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కొండుకూరి ప్రభుదాస్!



జన్నారం , జూన్ 14 , (నిజం చెపుతాం న్యూస్): నూతన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జన్నారం మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండుకూరి ప్రభుదాస్. ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే వడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి రాష్ట్ర నూతన మంత్రివర్గంలో చోటు దక్కడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. శనివారం రోజు మండల నాయకులు మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి పూల బోకే ,శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసిన వారిలో ఉపాధ్యక్షులు శ్రీపెల్లి జగన్ , బచ్చలి అంజన్న , వెటర్నరీ డాక్టర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మైసమ్మ,పోచమ్మ తల్లి బోనాల ఉత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 14(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజక వర్గం నిజాంపేట్ మండల పరిధి లోని దామరచెరువు గ్రామంలో శనివారము రోజు నిర్వహించిన శ్రీ మైసమ్మ తల్లి, పోచమ్మ తల్లి వారి బోనాల కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ ఆత్మ చైర్మన్ దిలీప్ కుమార్, మాజీ సర్పంచులు మల్లేశం, ఈశ్వర్, మాజీ ఉపసర్పంచ్ సంగయ్య, నాయకులు సాయిలు, సంతోష్, గంగారం, సంగయ్య, గోవింద్, సంగమేశ్వర్, యాదగిరి, భక్తులు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# ప్రైవేటు పాఠశాలల ఫీజులు నియంత్రించాలీ



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 14 (నిజం చెపుతాం) నారాయణపేట జిల్లా కేంద్రంతోపాటు మరికల్, కోస్గి ,మద్దూర్, మక్తల్ తదితర పట్టణాలలో ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం తమ ఇష్టానుసారంగా ఫీజులు నిర్ణయించి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు బాలప్ప ,ఉడ్మల్ గిద్ద గోపాల్ సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం కలెక్టర్ రేట్ ఏవో జయసుధ కి శుక్రవారం రోజు వినతి పత్రం అందజేశారు .ప్రైవేటు పాఠశాలలో సరిపడు గదులు, మైదానము కనీస వసతులు కొరవడినవని తెలిపారు .అధిక బస్సు ఛార్జ్ వసులు చేస్తున్నారన్నారు. టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్స్ ,షూస్ టై బెల్టు ప్రైవేట్ అందిస్తూ ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తున్నాయని ఇలాంటి పాఠశాలలపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు .జిల్లాలో కొన్ని పాఠశాలల ను యజమానులు విద్యాశాఖ అనుమతి లేకుండా నడుపుతున్నారని ఇట్టి పాఠశాలల యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఈ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శివకుమార్ దామోదర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

**- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 14 (నిజం చెపుతాం)నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, గృహహింసకు గురైన ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్ల దగ్గర, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు షి టీమ్ 8712670398 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# హనుమాన్ దేవాలయం వద్ద ఉప్పొంగుతున్న డ్రైనేజీ నీరు...

**- గత ఆరు నెలలుగా డ్రైనేజీలో నుంచే వెళ్లి స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు...**

**- ఫిర్యాదు చేసిన పట్టించుకోని సంబంధిత అధికారులు...**



గండిపేట్, జూన్ 14 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ రింగ్ రోడ్ ప్రాంతంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం డ్రైనేజీ ఉప్పొంగుడంతో భక్తులు ఆంజనేయ స్వామిని దర్శించుకోకుండా నెలకొందని భక్తులు సంబంధిత జిహెచ్ఎంసి అధికారులపై మండిపడుతున్నారు. లంగర్ హౌస్ రింగ్ రోడ్డు సమీపంలో రహదారిలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం చుట్టూ గత ఆరు నెలలుగా డ్రైనేజీ మురికి నీరు ఉప్పొంగుతుంది. ఈ మురికి నీరును పట్టించుకునే నాధుడు కరువయ్యారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేవాలయం చుట్టూ మురికి నీరు ఉండడంతో శ్రీ అభయాంజనేయ స్వామిని దర్శించుకోవడానికి మురికి నీటిలో నుంచే వెళ్లాల్సి వస్తుందని భక్తులు ఆరోపించారు. ఈ మురికి నీటితో దేవాలయానికి భక్తులు వెళ్లకుండా నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జిహెచ్ఎంసి సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారుల తోపాటు స్థానిక ప్రజాప్రతినిధులకు కూడా ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని భక్తుల తోపాటు లంగర్ హౌస్ బిజెపి డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్ తీవ్రంగా ధ్వజమెత్తుతున్నారు. అంతేకాకుండా తీవ్రమైన దుర్వాసనతో దేవాలయానికి వెళ్లాలంటే ముక్కు, నోరు మూసుకోవాల్సి వస్తుందని భక్తులు పేర్కొన్నారు.ఈ విషయంపై జిహెచ్ఎంసి కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగం ఈఈకీ పలుమార్లు ఫిర్యాదు చేసిన ఏలాంటి చర్యలు చేపట్టలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి దేవాలయం చుట్టూ ప్రవహిస్తున్న డ్రైనేజీ నీటిని అరికట్టాలని భక్తులు కోరుతున్నారు.



# ఆస్పత్రి ఏర్పాటుకు 4 రోజుల డెడ్ లైన్...






**- ఆస్పత్రి తరలింపులో కుంభకోణం విచారణ జరపాలి లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం.**

**- 24 గంటల నిరాహార దీక్షలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 14 (నిజం చెపుతాం)నారాయణపేట ప్రభుత్వ ఆస్పత్రిని వెంటనే యధాస్థానంలో ప్రారంభించాలని,ఆస్పత్రి తరలింపులో భారీ కుంభకోణం ఉందని వెంటనే విచారణ జరపాలని అందుకు 4 రోజుల డెడ్ లైన్ ఇస్తున్నామని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ స్పష్టం చేశారు.శుక్రవారం ఆయనతో పాటు జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రిని తరలించడాన్నీ నిరసిస్తూ వెంటనే యధాస్థానంలో ఆస్పత్రి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బిజెపి నాయకులు 24 గంటల నిరాహార దీక్షను చేపట్టారు.అంతకు ముందు పళ్ల హనుమాన్ దేవాలయం నుంచి భారీ ర్యాలీగా వచ్చి సత్యనారాయణ స్వామి చౌరస్తాలో దీక్షలో కూర్చున్నారు.ఈ దీక్షను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే.రతంగ్ పాండు రెడ్డి,బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు వికారాబాద్ జిల్లా ఇంఛార్జి పగుడాకుల శ్రీనివాసులు వారికి పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ జిల్లా ఆస్పత్రిని తరలించడం తప్పు పట్టడం లేదని ఇందులో ఎలాంటిరాజకీయం లేదని అన్నారు.జిల్లా కేంద్రం లో ఉన్న ఆస్పత్రిని తరలించి నప్పుదు దాదాపు 60 వేల జనాభా ఉన్న జిల్లా కేంద్రంలో ప్రత్యామ్నాయ ఏర్పాటు ఎందుకు చేయలేదనీ ప్రశ్నిం చారు.దాంతో పట్టణ ప్రజలు వైద్యానికి దూరమయ్యారనీ అందరూ ప్రైవేట్ ఆస్పత్రు లకు వేల రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారని అన్నారు.అభివృద్ధి విషయంలో బిజెపి ఎల్లవేళలా సహకరిస్తుందని ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.కానీ జిల్లా ఆస్పత్రిని తరలించడంలో అనుమానాలు ఉన్నాయని పెద్ద ఎత్తున కుంభకోణం జరిగిందనీ దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సమంజసంకాదన్నారు.ముందు ప్రత్యామ్నాయం చూపి ఆస్పత్రిని తరలించాల్సి ఉందన్నారు జిల్లా కేంద్రానికి 10 కిలో మీటర్ల దూరంలో ఉన్న మెడికల్ కాలేజీ కి ఆస్పత్రిని తరలించి అక్కడ ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ఈ ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నద ని విమర్శించారు.సి ఎం.సొంత జిల్లాలో ఆస్పత్రి లేని పరిస్థితి దాపురించిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం బస్తీ దవాఖానలు,పల్లె దవాఖాన లు ఏర్పాటు చేసి ప్రజల ముంగిటికి వైద్యం తీసుకు వస్తుంటే జిల్లా కేంద్రంలోనే ఈ ప్రజా ప్రభుత్వ పాలన వైద్యం లేకుండా చేసిందనీ విమర్శించారు. జిల్లా ఆస్పత్రికి బిజెపి వ్యతిరేకం కాదని అక్కడ ఎలాంటి సౌకర్యాలు లేవని అన్నారు.మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవానికి సి ఎం వచ్చిన కనీసం అర కిలో మీటర్ రోడ్డు వేయక పోవడం విడ్డూరంగాఉందన్నారు.అలాంటి కాలేజీలో జిల్లా ఆస్ప త్రి ఏర్పాటు చేసి ప్రజలకు ఏలాంటి వైద్యంఅందించాలని అనుకుంటున్నారని ప్రశ్నించారు.సి ఎం.రేవంత్ రెడ్డి ఎన్నికల వెళ కొడంగల్, నారాయణపేట రెండు నియోజకర్గాలు రెండు కళ్ళు అని చెప్పి ఇప్పుడు నారాయణపేట కంటిని మూసేసుకున్నారని విమర్శించారు.కొడంగల్ కు మాత్రం విద్యాసంస్థలు,ప్రతి గ్రామానికి రోడ్లు వస్తున్నాయి కానీ నారాయణపేట కు వచ్చిన విద్యా సంస్థలు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్న యని అన్నారు. ఈ దీక్షలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు కెంచే శ్రీనివాసులు,బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్,జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్,కార్తిక్ ,రాఘవేంద్ర,రఘు,కార్తిక్,శ్రీనివాస్ కూర్చోగా కార్యక్రమంలో మహిళా మో ర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్,మండల అధ్యక్షురాలు జ్యోతి సాయి బన్న,వివిధ మండలాల నాయకులు ,మాజీ కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

# గౌడ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలి..



హుజూర్ నగర్,జూన్14,(నిజం చెపుతాం) గౌడ కులస్తులు ఐకమత్యంగా ఉంటూ ..అన్ని రంగాల్లో రాణించాలని గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి అన్నారు. శనివారం హుజూర్నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్లో హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన , పదవ తరగతి ,ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థులను గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం వారు మాట్లాడుతూ గౌడ విద్యార్థులు చిన్నతనం నుండే లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ గౌడ పెద్దలు దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ,కాంపాటి రాధాకృష్ణ , తుమ్మల శ్రీనివాస్ గౌడ్ మొక్కరమేష్ గౌడ్, పెండెం రాంబాబు గౌడ్, వెలుగూరి కిరణ్ గౌడ్, మేకపోతుల శ్రీనివాస్ గౌడ్, మైసయ్య గౌడ్,సత్యనారాయణా గౌడ్, యరగని శ్రీనివాస్ గౌడ్, యరగని సత్యనారాయణ గౌడ్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నాయకులను కలిసిన గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి కమిటీ సభ్యులు...





గండిపేట్, జూన్ 14 (నిజం చెపుతాం): గోల్కొండ బోనాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఏఐ సీసీ నాయకుడు జట్టి కుసుమ్ కుమార్, టిపిసిసి కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కి గౌడ్ లు అన్నారు. గోల్కొండ జగదాంబ మహంకాళి దేవాలయం చైర్మన్ కొండేపూడి చంటిబాబు ఆధ్వర్యంలో సన్మానించి, బోనాల ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోల్కొండ బోనాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని, ప్రభుత్వం ఇప్పటికే 20 కోట్లు నిధులను మంజూరు చేసిందని వారు తెలిపారు. గోల్కొండ బోనాల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఆలయ కమిటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు పసునూరి శ్రీనివాస్,ఆకుల చంద్రశేఖర్, సంతోష్ గౌడ్, గుడిమల్కాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బీజ్జు దుర్గాప్రసాద్ లు తదితరులు ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత



మాడ్గుల,జూన్ 14(నిజం చెపుతాం): కార్పొరేట్ వైద్యశాలలో అత్యవసర చికిత్స పొందుతున్న వ్యక్తికి రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు,సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నరసింహ తన మామగారైన పుల్లయ్యకు మంజూరైన ఎల్ఓసి ప్రొసిడింగ్ ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు హైదరాబాదులోని ఆయన నివాసంలో శనివారం అందజేశారని సుద్దపల్లి మాజీ సర్పంచ్ గ్యార నరసింహ చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొలువైననాటి నుండి ప్రాణాపాయ స్థితిలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్ రెడ్డి,కొండల్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ జగన్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదయ్య గౌడ్,రమేష్ గౌడ్, నరేందర్ రెడ్డి,రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్,కిషన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్య గ్యాస్ట్రో అండ్ లివర్ క్లినిక్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్...

శేరిలింగంపల్లి, జూన్ 14 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేర్లింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్లో ఇటీవల పెరుగుతున్న ఫ్యాటీ లివర్ రోగులను దృష్టి లో పెట్టుకుని చందానగర్ నిత్య గ్యాస్ట్రో అండ్ లివర్ కేర్ క్లినిక్ లో ఉచిత ఫైబ్రో స్కాన్ క్యాంప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపులో నిత్యా డయాగ్నస్టిక్ సెంటర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ మిథున్ జక్కన్ మాట్లాడుతూ రక్తదానం ఆవశ్యకత గురించి విరివిగా రక్తదానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు ఈ హెల్త్ క్యాంపులో దాదాపు 50 మందికి పైగా ఉచిత ఫైబ్రో స్కాన్ పరీక్షలు నిర్వహించారు. ఈ ఫైబ్రో స్కాన్ పరీక్ష వల్ల రోగులకు అతి తక్కువ సమయం లో అత్యంత ఖచ్చితత్వంతో కాలెయం లో పెరుగుతున్న కొవ్వును కనిపెట్టే అవకాశం ఉంతుందని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి క్యాంప్ లను తరచుగా నిర్వహిస్తున్నామని, దీని వల్ల రోగాన్ని తొందరగా కనిపెట్టి తగు



జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని ఇలాంటి క్యాంపుల వల్ల ప్రజలకు వారు ఆరోగ్యం పట్ల మెరుగైన అవగాహన కల్పించవచ్చని ఉద్దేశంతోనే ఈ క్యాంప్ లను నిర్వహిస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోగలని పిలుపునిచ్చారు.

# పేదలకు,అభాగ్యులకు ఒక్కపూటైన ఆహారం అందిద్దాం

## -మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వేములవాడ,జూన్ 14,(నిజం చెపుతాం)మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1513 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో శనివారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కూతురు పుట్టినరోజు సందర్భంగా గుండ మౌనిక రాజశేఖర్ దంపతులు, పెళ్లిరోజు సందర్భంగా ముక్క నాగరాణి రవీందర్ దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష,



సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగుల చంద్రశేఖర్, పాత సంతోష్, పొలాస రాజేందర్, గొండ ప్రసాద్, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు అండగా “సింహ వాహిని” ఫౌండేషన్

## - చిన్నారి చికిత్సకు ఆర్థిక సహాయం

పటాన్ చెరు జూన్ 14(నిజం చెపుతాం)ఇతరులకు సేవ చేయాలంటే మనసుండాలి. ముఖ్యంగా సమాజం పట్ల ప్రేమ ఉండాలి.పనిమీద అంకితభావం ఉండాలి. మూడు పదుల వయసులోనే సమాజం పట్ల పెద్ద మనసు చేసుకున్న అరుదైన “సింహ వాహిని” ఫౌండేషన్ అభాగ్యులకు అండగా నిలుస్తోందీమె. వయసుకు మించిన మనసుతో వినూత్న ఆలోచనలతో యువత సామాజిక సేవలో భాగస్వామ్యమవుతున్నది. ఓ వైపు తమ బాధ్యత నిర్వర్తిస్తునే మరోవైపు సేవా కార్యక్రమాలపై దృష్టి సారిస్తున్నారు. ఉద్యోగ బాధ్యతలో ఉంటూ.. కూడా సామాజిక సేవలో పాలుపంచుకుంటూ.. అభాగ్యులకు అండగా నిలుస్తున్నారు.తీవ్రమైన గుండె సంబంధిత సమస్యలతో అంకురా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 11 నెలల చిన్నారిహామోక్షిత్‌హాకు సింహ వాహిని ఫౌండేషన్ ఆదుకోవటానికి ముందుకు వచ్చింది. గత వారం రోజులుగా గుండె సంబంధిత సమస్య కారణంగా ఈ శిశువు వెంటిలేటర్ సాయంతో జీవం కోసం పోరాడుతున్నాడుశిశువు తల్లిదండ్రుల దయనీయ పరిస్థితిని దృష్టిలో ఉ



ంచుకొని, సింహ వాహిని ఫౌండేషన్ అధ్యక్షుడుహావంశీ రెడ్డి మరియు సభ్యులుహాఈరుగా ఆసుపత్రిలోనే తల్లిదండ్రులను కలిసి సేకరించిన విరాళం రూ.హా13,300 అందజేశారు.“ఈ చిన్నారి కోసం ప్రతి రూపాయి విలువైనది, దయా హృదయం తో విరాళం ఇచ్చిన ప్రతీ దాత కి కృతజ్ఞతలు తెలియజేశారు. తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉన్న కుటుంబానికి ఈ సహాయం ఊరటగా నిలిచిందని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీ కార్యకర్త గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి...





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 14 (నిజం చెపుతాం) మహబూబ్ నగర్ నియోజకవర్గం,హన్వాడ మండలం లోని ముని మోక్షం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రోహిత్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి రోహిత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముని మోక్షం గేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కేశవులు ఏర్పాటు చేసిన చాయ్ విల్లాను ఆయన ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి లాభాలను పొందాలని , వ్యాపారాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి వేముల కృష్ణయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, చెన్నయ్య, టంకర కృష్ణయ్య యాదవ్, నవనీత, బి.మల్లేష్, ఎంపిటిసి కృష్ణయ్య, రాములు, ఎర్ర కిష్టయ్య, ఆనందం,బాల్ రెడ్డి, చిన్న,నాగయ్య, వెంకటయ్య, యాదిరెడ్డి, పల్లెమోని కాలనీ గ్రామ కమిటీ అధ్యక్షులు అంజిలయ్య, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సిఆర్పిఎఫ్... ఉత్సవాలు..





## - ముఖ్యఅతిథిగా.. సిజి సెక్టార్ ఐ జి.. రాకేష్ అగ్రవాల్

చర్ల జూన్ 14 (నిజం చెపుతాం) 151 బెటాలియన్ సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా క్రీడా ఉత్సవాలు శనివారం నిర్వహించారు ఉత్సవాలకు. సిజి సెక్టార్ కుంట ఐజి శ్రీ రాకేష్ అగర్వాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సీఆర్పీఎఫ్ కమాండెంట్ రాజీవ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. క్రీడ ఉత్సవాలకు పమేడ్ యువ మంచ్, వివిధ గ్రామాల నుండి క్రీడలు పోటీలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నక్సల్ ప్రభావిత ప్రాంతంలో ఉన్న ప్రతిభావంతులైన యువతను క్రీడల ద్వారా అనుసంధానించడం మరియు వారిని క్రీడల కోసం ప్రేరేపించడం దీని ప్రధాన లక్ష్యం. ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో, ఛత్తీస్‌గఢ్ సెక్టార్‌లోని ప్రతి బెటాలియన్ ద్వారా ప్రతిభావంతులైన యువ ఆటగాళ్లను ఎంపిక చేయడం ద్వారా జట్లు ఏర్పడ్డాయి. ఆ తరువాత, సెక్టార్ స్థాయిలో పోటీలో, రేంజ్ బీజాపూర్, రేంజ్ సుక్మా, రేంజ్ కొంటా నుండి రెండు జ దంతేవాడ మరియు జగదల్‌పూర్ నుండి ఒక జట్టు, మొత్తం 08 జట్లు, ఈ శ్రేణిలో విజేతలుగా నిలిచి ఆట చివరి దశకు చేరుకున్నాయి. ఈ పోటీని 151వ బెటాలియన్ పామెడ్ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో 13/06/2025 నుండి 14/06/2025 వరకు నిర్వాయించబడ్డది. ఇందులో బాగంగా రెండు రోజులుగా జరిగిన ఫుట్‌బాల్ ఆటలో రేంజ్ బీజాపూర్ %ూఖీజ% మరియు రేంజ్ సుక్మా ఫైనల్ కి చెరుకున్నాయి. ఈరోజు జరిగిన ఫైనల్ మ్యాచ్ లో రేంజ్ సుక్మా 131 బెటాలియన్ విజేతగా నిలిచింది. విజేత గా నిలిచిన రేంజ్ సుక్మా 131 బెటాలియన్ 1,00,000/- మరియు ట్రోఫీ, రన్నరప్ గా ఉన్న రేంజ్ బీజాపూర్ 214 బెటాలియన్ 50,000/- మరియూ ట్రోఫీ, రెండవ రన్నరప్ గా దంతెవాడ 230 బెటాలియన్ 25,000/- మరియు ట్రోఫీ శ్రీ రాకేష్ అగర్వాల్ ,ఛత్తీస్ఘడ్ సెక్టార్ వారి చేతుల మధ్య ట్రోఫీ మరియు నగదు బహుమతి ప్రదానం చేసారు. అలాగే శ్రీ రాకేష్ అగర్వాల్ సిజి. సెక్టార్ మాట్లాడుతు గ్రామీణ యువత ప్రతిభను వెలికితీసేందుకు, యువత అవగాహనను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం సిఆర్పిఎఫ్ క్రీడా ఉత్సవం నిర్వహిస్తారు.క్రీడల గురించి అవగాహన కల్పించడంలో మరియు గ్రామీణ యువతను జన జీవన స్రవంతి లో అనుసంధానించడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది

# పదేండ్ల లో ఒరగాబెట్టింది ఏమీ లేదు...

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 14 (నిజం చెపుతాం)ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసీడింగ్ పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తీలు కడుతున్నాం.డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని ఆశ పెట్టి మోసం చేసింద్రు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరగాబెట్టింది ఏమీ లేదని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ మండలంలోని కోడూరు గ్రామంలో మహబూబ్ నగర్ గ్రామీణ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ప్రోసిడింగ్స్ పత్రాలను కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను ఒక్కోటిగా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. మనిషి తన జీవిత కాలంలో సొంత ఇల్లు కట్టుకోవాలని ఆశపడతాడని ఆ ఆశను ప్రజా ప్రభుత్వం నెరవేర్చుతుందని స్పష్టం చేశారు,ఇండ్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మా ఇండ్లు ఇచ్చి తీరుతామని ఆయన స్పష్టం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రజా ప్రభుత్వం మిత్తీలు కట్టుకుంటూనే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేరుస్తుందన్నారు. విడుతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్ర భుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల దౌర్భాగ్యం చేత ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా పేదలకు నిర్మించి ఇవ్వలేదని బిఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం మహబూబ్ నగర్



నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. ఇల్లు రాలేదని ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, నాయకులు సుధాకర్ రెడ్డి, గోవింద్ యాదవ్, వెంకటాపూర్ శ్రీనివాస్ యాదవ్,మల్లు అనిల్ కుమార్, ఈ.రవీందర్ ,జి.రామ స్వామి , జి.ఆంజనేయులు ,జి ప్రసాద్ ముదిరాజ్, కృష్ణయ్య,కేశవులు,రవి కుమార్ ,కురుమయ్య , పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి...






## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 14 (నిజం చెపుతాం)రాష్ట్ర హైకోర్టు ఆదేశాలనుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వనపర్తి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టు తో పాటు ఆత్మకూరు కోర్టులలో లోక్ అదాలత్ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత మాట్లాడుతూ కక్షిదారులందరూ జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని రాజీమార్గమే రాజా మార్గమని రాజి కుదుర్చుకోవడం వల్ల ఇరువర్గాలు సంతోషంగా ఉంటారని కక్షలు కార్పన్యాలు లేకుండా సుఖసంతోషాలతో జీవనం సాగించవచ్చని అన్నారు అనంతరం జిల్లా న్యాయ సేవ అధికార కార్యదర్శి వి.రజని మాట్లాడుతూ లోక్ అదాలత్ అనేది కక్షిదారులకు గొప్ప అవకాశమని సంవత్సరాలపాటు కోర్టుల చుట్టూ తిరగకుండా పరిగెత్తిన కేసులు పరిష్కరించుకోవచ్చని అవకాశాన్ని కక్షిదారులు అందరూ సద్వినియోగం చేసుకొని వారి కేసులను వివాదరహితంగా రాజీవ్ కుదుర్చుకోవాలని అన్నారు శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ లో ప్రీ లిటిగేషన్ కేసెస్ 5,600 మరియు సివిల్ కేసెస్ 15 మరియు క్రిమినల్ కేసులు 2552 కేసులు. మొత్తంగా 8167 కేసులు పరిష్కరించబడ్డాయి. కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తులు, పోలీస్ అధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు,కోర్టు సిబ్బంది, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేద ప్రజలకు గొప్ప వరం...

## - పేదప్రజల సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

## -గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 14 (నిజం చెపుతాం)శనివారం రోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే



క్యాంపు కార్యాలయం నందు గద్వాల మండలం వివిధ గ్రామానికి సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.చిన్న మన్యమ్మ భర్త రాముడు కు (చికిత్స) నిమిత్తం 26,000 రూపాయల చెక్కును.వి.నాగవేణి భర్త నర్సింహులు కు (చికిత్స) నిమిత్తం 18,000 రూపాయల చెక్కును.బోయ కళ్యాణి భర్త లేట్ వేణుగోపాల్ కు (చికిత్స) నిమిత్తం 17,000 రూపాయల చెక్కును.అనములు శంకరమ్మకు (చికిత్స) నిమిత్తం 9,000 రూపాయల చెక్కును.బోయ కళ్యాణి భర్త లేట్ వేణుగోపాల్ కు (చికిత్స) నిమిత్తం 8500 రూపాయల చెక్కును.అదే విధంగా గద్వాల టౌన్ సంబంధించిన సీఎం సహాయం నిధి చెక్కులను,వెంకటలక్ష్మి భర్త బిలకంటి కు (చికిత్స) నిమిత్తం 10000 రూపాయల చెక్కును.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, నాయకులు నరేందర్ రెడ్డి భాస్కర్ రెడ్డి, శేఖర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం..

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 14 (నిజం చెపుతాం) శనివారం రోజు వనపర్తి ప్రభుత్వా ఆసుపత్రిలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా వనపర్తి జూనియర్ డాక్టర్లు,యువకులు, అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమాల్లో వనపర్తి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ మై, రక్తదానం క్యాంప్ ఇన్చార్జి డాక్టరు జ్యోతి,ప్రభుత్వ ఆస్పటల్ ఇన్చార్జి డాక్టర్ శివప్రసాద్, వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ నెంబర్ గంధం నాగరాజు, డాక్టర్లు జూనియర్ డాక్టర్లు యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.



# రక్త దాతలకు సన్మానం...





## - బిజెపి వనపర్తి పట్టణ శాఖ అధ్యక్షులుఏ.రాజశేఖర్ గౌడ్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 14 (నిజం చెపుతాం)ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా బిజెపి వనపర్తి పట్టణ శాఖ అధ్యక్షులు ఏ. రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సామాజిక సంస్కర్త సంఘ సేవకుడు డాక్టర్ పోచా రవీందర్ రెడ్డి 84 సార్లు రక్తదానం చేసిన అన్నకి బిజెపి సీనియర్ నాయకులు ధ్యానం ప్రవీణ్ కుమార్ 71సార్లు రక్తదానం చేసిన సందర్భంగా 44 సార్లు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ కార్యకర్త పి టి మురళి అన్నకి 84 సార్లు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి గవర్నర్ అవార్డు గ్రహీత మిత్రుడు రాము కి యువ మోర్చా పట్టణ అధ్యక్షులు మండల రాజు 23 సార్లు రక్తదానం చేసిన సందర్భంగా పట్టణ శాఖ సన్మానించుకోవడం జరిగింది ఇలాంటి రక్తదాన శిబిరాలు రక్తదానం చేసి ఎంతోమంది అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడినటువంటి వీరికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వీరి సేవలు ఇంకా కొనసాగించాలని ఎంతోమందికి ప్రేరణ కలిగించాలని హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఈ బిజెపి సీనియర్ నాయకులు ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి కోశాధికారి భాషెట్టి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు కొమ్ము శ్రీనివాసులు, కార్యక్రమంలో పట్టణ నాయకులు రాయన్న సాగర్ పట్టణ ప్రధాన కార్యదర్శి నలవతుల అరవింద్ ఉపాధ్యక్షులు ఉపేందర్ యాదవ్, పట్టణ కార్యదర్శులు కడమంచి శివ, అశ్విని, పవన్, శివ, కోశాధికారి కూన శ్రీకాంత్, యువమోర్చా పట్టణ అధ్యక్షుడు మండల రాజు, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు నల్లవతుల రవి, రామస్వామి పాల్గొన్నారు.

# ఖని:ప్రభుత్వ ఆసుపత్రిలో..రక్తదానం చేసిన,ఎమ్మెల్యే ఎం. ఎస్.రాజ్ ఠాకూర్



రామగుండం జూన్ 14,(నిజం న్యూస్)రామగుండం శాసనసభ్యులు ఎం. ఎస్.రాజ్ ఠాకూర్ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా..గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో.. నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా..ఆయన స్వయంగా రక్తదానం చేసి,మానవతా విలువలను గౌరవం చాటారు.యువతను రక్తదానానికి ప్రోత్సహిస్తూ..మంచి సందేశం అందించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది,సింగరేణి అధికారులు,స్థానిక యువత,గణనీయమైన సంఖ్యలో రక్తదాతలు పాల్గొన్నారు.రక్తదానం చేసిన తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూ...రక్తదానం ఒక ప్రాణదానం.ఇది చేసే వారు నిజమైన హీరోలు.ప్రతి ఆరోగ్యవంతుడు సంవత్సరానికి కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలి.దీనివల్ల ఎదుటి జీవితాన్ని రక్షించడమే కాకుండా,మన ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది అని చెప్పారు.ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త నిల్వలు ఎప్పుడూ భద్రంగా ఉండేలా చూడాలని,అత్యవసర సమయంలో ఎటువంటి లోటు,లేకుండా ముందస్తు ఏర్పాట్లు ఉండాలన్నది ఎమ్మెల్యే సూచన. ఆసుపత్రి వర్గాలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు యువత రక్తదానం చేయడం విశేషం.రక్తదానం చేస్తూ.. యువతీయువకులు 'జీవితం కోసం బహుమానం రక్తదానం' అనే నినాదంతో ముందుకు రావడం గమనార్హం.అయితే,ఈ దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం రామగుండం నియోజకవర్గానికి ఆదర్శంగా నిలుస్తోందిఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ నాయకులు,డాక్టర్స్ తదితరులున్నారు.

# ఏటూరునాగారంలో ఘనంగా బొడ్రాయి 13వ వార్షికోత్సవం

ఏటూరు నాగారం జూన్ 14 (నిజం చెపుతాం): ఏటూరు నాగారం మండల కేంద్రంలో శనివారం బొడ్రాయి 13వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బొడ్రాయి ప్రతిష్టించి 13 సంవత్సరాలు కావస్తున్నా నేపథ్యంలో వేడుకలను చేపట్టారువార్షికోత్సవం సందర్భంగా శనివారం ఉదయాన్నే బొడ్రాయి వద్ద ప్రత్యేక అలంకరణలు చేశారు. అనంతరం ప్రధాన అర్చకులు ఎల్లాప్రగడ రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో సహస్ర ఘటాభిషేకం, క్షీరాభిషేకం నిర్వహించి వార్షికోత్సవ పూజలను నిర్వహించారు. గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని పంటలు సమృద్ధిగా పండేందుకు ఆశీర్వదించు తల్లి అంటూ పూజలు నిర్వహించారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి కాపాడాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ అధ్యక్షుడు పోగుల లక్ష్మీనారాయణ, సభ్యులు నిర్వాహకులు కత్తెర శ్రీనివాస్



నూతి రమేశ్, వేణుగోపాల్, లాహుటి మనోహర్, బచ్చు సత్యనారాయణ కుమార్, రామాలయం కమిటీ చైర్మన్ అల్వాల శ్రీనివాస్, శివాలయం కమిటీ చైర్మన్ మడుగురి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఖని:లో..రూ.26 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ అభివృద్ధి పనులను పర్యవేక్షించిన రామగుండం ఎమ్మెల్యే



రామగుండం జూన్ 13, (నిజం న్యూస్) రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం. ఎస్.రాజ్ ఠాకూర్ శనివారం రోజు..గోదావరిఖని పట్టణం చౌరస్తా ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న, రూ.27 కోట్ల విలువైన షాపింగ్ కాంప్లెక్స్ అభివృద్ధి పనులను సింగరేణి సంస్థ మరియు మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు.ప్రాజెక్టు పురోగతిని వివరణగా అడిగి తెలుసుకున్నారు.పనుల నాణ్యత,నిర్మాణ వేగం, పారదర్శకతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఈ సందర్భంగా..ఎమ్మెల్యే మాట్లాడుతూ...గోదావరిఖని ప్రజలకు ఆధునిక వాణిజ్య సదుపాయాలు కల్పించడమే ఈ షాపింగ్ కాంప్లెక్స్ లక్ష్యం.ఇది ఒక వైపు నగర అభివృద్ధికి దోహదం చేస్తే,మరోవైపు స్థానిక యువతకు ఉ పాధి అవకాశాలు కూడా పెరుగుతాయి అని అన్నారు.ఇతర అభివృద్ధి పనులతో పాటు,ఈ ప్రాజెక్టు కూడా నగర ముఖచిత్రాన్ని మార్చనున్నదని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు అందించడమే మా ప్రభుత్వ ధ్యేయం. సింగరేణి,మున్సిపల్ అధికారులతో సమన్వయం కలిగిన విధంగా ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తిచేయాలని ఆదేశించాను,అని ఆయన పేర్కొన్నారు.ఈ పర్యవేక్షన కార్యక్రమంలో..సింగరేణి అధికారులు,మున్సిపల్ కమిషనర్,స్థానిక కార్పొరేటర్లు,ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అధికారులు,సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.పనుల ప్రగతిపై అధికారులు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రజల్లో ఈ ప్రాజెక్టుపై మంచి ఆసక్తి నెలకొంది.ఇది పూర్తయిన తర్వాత గోదావరిఖని ప్రాంతం వ్యాపారాభివృద్ధిలో..ఒక ప్రధాన కేంద్రంగా మారుతుందనే నమ్మకం వ్యక్తమవుతోంది.వీరి వెంట షాపింగ్ కాంప్లెక్స్ సంబంధిత అధికారులు ఇంజనీర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మజ్జి కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

# మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత,తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి

రామగుండం జూన్ 14,(నిజం న్యూస్)గాజ్వెల్,సిద్ధిపేట, కరీంనగర్,సుల్తానాబాద్, పెద్దకాల్వల,పెద్దపల్లి, గోదావరిఖని,ఇందారం, రసూలుపల్లి,జైపూర్,వద్ద బాణాసంచా కాల్చి మంత్రికి ఘన స్వాగతం పలికి సత్కరించిన కాంగ్రెస్ శ్రేణులు..డీజే సప్పుళ్ళు,బ్యాండ్ బాజా,డ్యాన్సు లతో భారీ గజమాలతో సత్కరించిన కాంగ్రెస్ శ్రేణులు. మంత్రివర్యులు మాట్లాడుతూ...జైపూర్ మండల నాయకులు ఇంత ఘన స్వాగతం పలికినందుకు చాలా సంతోషంఎక్కడ కూడా అవినీతి లేకుండా,అభివృద్ధి చేసానని గెలిపించారు.నేను ఎక్కడ కూడా అవకతవకలు లేకుండా,అక్రమాలు లేకుండా అభివృధి చేస్తాను అని అన్నారు.ఇసుక దందా బంద్ చేయాలని ఏదైతే మీరు కోరారు నేను బంద్ చూపించడం జరిగింది.అందుకే ఇక్కడ నాకు మైనింగ్ మంత్రిగా ఇవ్వడం జరిగింది. రేవంత్ రెడ్డి అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూడాలని అన్నారుఇసుక రాయల్ ట్యాక్స్ తో అధిక నిధులతో అభివృద్ధి చేస్తాను.ప్రజా పాలనలో ఎక్కడ కూడా అన్యాయంగా అరెస్ట్ చేయడం లేదు.గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి, భయభ్రాంతులకు





గురి చేశారు.నేను ప్రతీ గ్రామానికి 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నాను.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఫ్రీ బస్,500 లకే గ్యాస్,ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇస్తా అని మోసం చేసింది.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాను.ప్రభుత్వం మనకు సన్న బియ్యం కూడా ఇవ్వడం జరుగుతుంది.నేను విద్య పైన దృష్టి పెట్టీ సోమనపల్లి గ్రామంలో,200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి పనులు జరుగుతున్నాయి.నేను ఎప్పుడూ మీతోనే ఉంటాను మీకోసమే పని చేస్తానని హామీ ఇస్తున్నాను.అనంతరం జైపూర్,భీమారం మీదుగా చెన్నూర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో..పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు.

# దళిత సేవారత్న అవార్డును అందుకున్న దుర్గం ప్రమీల-నగేష్ దంపతులు..

రామగుండం జూన్ 14, నిజం న్యూస్)దుర్గం ప్రమీల-నగేష్ దంపతుల సేవలు గొప్పవచేసిన సామాజిక సేవలకు రాష్ట్ర ప్రభుత్వం గొప్ప గుర్తింపు.రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్గోదావరిఖని,జూన్ 14, పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన,సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు,సమతా ఫౌండేషన్,సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల-నగేష్ దంపతులు "దళితసేవా రత్న"అవార్డును-2025 సంవత్సరానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతుల తెలంగాణ రాష్ట్ర ఉత్సవాల కమిటీ ఎంపిక చేసింది.ఈ మేరకు శనివారం రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో.. ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా,దుర్గం ప్రమీల -నగేష్ దంపతులు అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ దుర్గం ప్రమీల నగేష్ దంపతులను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,దుర్గం ప్రమీల-నగేష్ దంపతులు ప్రజాసేవలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో,పేబ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా సైనిక దళ్,సమతా ఫౌండేషన్ ల ద్వారా.. చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి,ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తూ,కరోనా విపత్కర సమయంలో ఎంతోమంది నిరుపేదలకు నిత్యం నిత్యవసర సరుకులు కూరగాయలు పంపిణీ చేసినందుకు,నిరుపేదలకు విద్యా, వైద్యం, ఉపాధి మొదలైన సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు,రక్తదానం, విద్యాదానం, సేవాదానం, ఉద్యమాలు, పోరాటాలు,ఇతర సేవలతో,పౌర హక్కులు,మానవ హక్కులు అవినీతి-అక్రమాలు దోపిడీ నిర్మూలనకు,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు,ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషికి,ఇటీవల తమ ఇంటినే లైబ్రరీగా మార్చి సమత లైబ్రరీని ప్రారంభించి బాలలకు జ్ఞానం పెంపొందిస్తున్నందుకు . రాష్ట్ర ప్రభుత్వం మంచి



గుర్తింపునిచ్చిందన్నారు.అవార్డు గ్రహీతలు దుర్గం ప్రమీల నగేష్ లు మాట్లాడుతూ...అవార్డుతో తమపై మరింత బాధ్యత పెరిగిందని సమాజ సేవకు 24/7 తమ శక్తివంచన మేరకు కృషి చేస్తామని తెలిపారు.తాము చేసే సేవా కార్యక్రమాలకు వెన్నంటి ఉంటూ సహకరిస్తున్న సమతా సైనిక దళ్,సమతా ఫౌండేషన్,నేతకాని సంఘం సభ్యులకు,ఈ అవార్డు ఎంపికకు కృషి చేసిన డాక్టర్ లక్ష్మీదేవి నరసయ్యకు,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల రామ్మూర్తికి,ఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# గవర్నర్ చేతుల మీదుగా లక్ష్మారెడ్డి అవార్డు స్వీకరణ

జడ్చర్ల మే14, (నిజం చెపుతాం)నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి డా. సి.లక్ష్మారెడ్డికి అత్యధిక స్థాయిలో రక్తదాతలకు ప్రేరణగా (ఇండివిజువల్ హైయెస్ట్ బ్లడ్ డోనర్ మోటివేటర్)నిలిచినందుకు అవార్డు ప్రకటించడం జరిగినది.ఈ అవార్డును మాజీమంత్రి తరుపున రాజ్ భవన్ లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా జడ్చర్ల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోడ్గల్ యాదయ్య ,ప్రణీల్ చందర్ ,నాగిరెడ్డి కమతం వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు స్వీకరించారు...



# ఐమాక్స్ లైట్లు వేయాలని అభ్యర్థన...

రాజాపూర్ మే 14, (నిజం చెపుతాం)జడ్చర్ల నియోజకవర్గంలోని రాజాపూర్ మండలంలో ముదిరెడ్డిపల్లి గ్రామం మరియు రాయపల్లి గ్రామ ఎన్ హెచ్ 44 ముఖ్య కూడలిలో తరచుగా ప్రమాదాలు జరుగుతుండటం, ప్రమాదాలకి అడ్డగా మారడం వల్ల ఎన్ హెచ్ ఎ ఐ తో అనుసంధానం ఉన్న సంస్థ ఐసడక్ మేనేజర్ తో ముదిరెడ్డిపల్లి ఎన్ హెచ్ 44 స్టేజి వద్ద ప్రమాదాలు జరుగుతుండటంతో ఆ రోడ్డు పై మధ్యలో లైట్లు వెయ్యాలని కోరడం జరిగింది. అలాగే పోలేపల్లి సెజ్ కు మల్లె వాహనాలు రాయపల్లి దారిలో వస్తుండటంతో రాయపల్లి రోడ్డు



మొత్తం పాడైపోయింది, కావున రాయపల్లి రోడ్డు ప్రారంభంలో రాయపల్లి ఊరి పేరు బోర్డు ఏర్పాటు చేయండని వారిని కోరడం జరిగింది.వాళ్లు దీనికి సానుకూలంగా స్పందించారు ఈ నెలలోపు వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. ఇందులో భాగంగా గోనెయో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రశాంత్, రాజపూర్ మండలం బిజెపి సీనియర్ నాయకులు పాలెం సూరిబాబు గౌడ్, ముదిరెడ్డిపల్లి బిజెపి బూత్ అధ్యక్షులు రవీందర్ గారు, రాయపల్లి యువ నాయకులు రాజేష్ ముదిరాజ్ ఇందులో మేనేజర్ తో చర్చించడం జరిగింది.

# భూపాలపల్లి లో రక్తదానం చేసిన జర్నలిస్టు లు మరియు పలు ప్రజా సంఘాలు





జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 14: ప్రపంచ రక్త దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐటి మాస్టర్ యజమాన్యం మరియు తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటి ఆద్వర్యంలో శనివారం ఐటి మాస్టర్ క్యాంపస్ లో ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తం దానం చేశారని ఐటి మాస్టర్ శంకర్ , జర్నలిస్ట్ క్యాతం సతీష్ కుమార్, శ్యామ్ లు తెలిపారు. 2008 వ సంవత్సరం నుండి ప్రతీ సంవత్సరం ఐటి మాస్టర్ యజమాన్యం రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేస్తూ, ఎంజీఎం లో చికిత్స పోందుతున్న నిరుపేదలకు ప్రజలకు చికిత్స నిమిత్తం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుందని తెలుసుకోని, ఇంత మంచి కార్యక్రమంలో జర్నలిస్ట్ లమైన మేము భాగస్వామ్యులం కావడం కోసం ఈరోజు మేము వారితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని మండలాల నుండి జర్నలిస్టులతో పాటు ప్రజాసంఘాలు, స్టూడెంట్స్, సింగరేణి కార్మికులు,ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా 280 యూనిట్ల రక్తాని ఇవ్వడం జరిగిందని, వీటిని ఎంజీఎం లో చికిత్స పోందుతున్న పేద ప్రజల కోసం పంపించడం జరిగిందన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# వికసిత్ భారత్ కి అడుగులు వేస్తున్న దేశం -మోదీ పాలనపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

**- 11 ఏళ్ళ పాలనను 11ఏళ్ళ సేవగా నిర్వహిస్తున్నాం**

**- వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**





నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ జూన్ 14(నిజం న్యూస్)భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం 11 ఏళ్ల మోదీ పాలనల కార్యక్రమానికి వరంగల్ జిల్లా కో కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా లిబిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిలిహాజరయ్యారు ప్రధాని నరేంద్ర మోడీ గారి 11 ఏళ్ల పాలనపై ఏర్పాటుచేసిన మొక్కలు నాటుట కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లిగుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి పథకాలు, సాధించిన ఆరి క ప్రగతి ఫలాలను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామగ్రామాన మోదీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేప్పాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు వారీ కుటుంబ సభ్యుల సంఖ్య ప్రకారం ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలన్నారు.140 కోట్ల మంది భారతీయుల ఆశీస్సులతో, అందరి భాగస్వామ్యంతో మన దేశం వివిధ రంగాలలో వేగవంతమైన మార్పులకు సాక్ష్యంగా నిలిచిందని, 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్' అనే సూత్రాలతో నడుస్తున్న ఎన్ డి ఏ ప్రభుత్వం వేగంతో పాటు సున్నితత్వంతో మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. ఆర్థిక వృద్ధి నుండి సామాజిక అభివృద్ధి వరకు, ప్రజలకు సంబంధించిన అందరినీకలుపుకొనిపోయేతత్వంతో సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించామని తెలిపారు."మా సమష్టి విజయానికి మేం గర్విస్తున్నాము. అదే సమయంలో, వికసిత్ భారత్ ను నిర్మించడానికి ఆశ, విశ్వాసం, సంకల్పంతో ముందుకు సాగుతున్నాం. "దేశంలోని పలు రంగాలలో తీసుకువచ్చిన మార్పుల వివరాలను వెల్లడిస్తూ, అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు, 'వికాస్‌వాద్'ను ప్రధాన స్రవంతిలోకి మోదీ తీసుకువచ్చారని, ఇది రాజకీయ చర్చ, 2014లో భారత ప్రధానిగా నరేంద్ర మోదీ పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి, 'దేశం ఫస్ట్' తన ప్రతి విధానానికి మార్గదర్శకంగా ఉందని అన్నారు. ఎన్డీయే హయాంలో దేశంలోని 81 కోట్ల మందికి పైగా ప్రజలు ఉచితంగా ఆహార ధాన్యాలు (రేషన్ బియ్యం) పొందుతున్నారు. 15 కోట్ల ఇళ్లకు పైగా నల్లా నీటి కనెక్షన్లు వచ్చాయి. అర్హులైన నిరుపేదల కోసం 4 కోట్ల ఇళ్లు నిర్మించాం. దేశవ్యాప్తంగా 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించాం. 68 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు ఇచ్చాం. స్టార్టప్స్, చిన్న వ్యవస్థాపక సంస్థలకు ఏకంగా 52.5 కోట్ల రుణాలు ఇవ్వడంతో పాటు కరోనా సమయంలో 20 కోట్ల మంది మహిళలకు పలు పథకాల ద్వారా నగదు సహాయం అందించడమని తెలిపారు.తదనంతరం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లిడాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారత్ అని రాణా ప్రతాప్ రెడ్డి గారు అన్నారు. 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో సాకారమైన అనేక లక్ష్యాలను గురించి, ఆయన నాయకత్వంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంటుంది అన్ని దానికి అనుగుణంగా మున్సిపల్ లో ప్రతి బూత్ స్థాయి వరకు మోదీ గారి కార్యక్రమాలను పథకాలను తీసుకువెళ్లాలని ఈ సమావేశంలో సూచన చేయడం జరిగింది. గౌరవ దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సమర్థవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. వికసిత్ భారత్ లక్ష్యం సహకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుంది అని అన్నారు, మరియు ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోది ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది అని, ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ దేశం గౌరవ ప్రధానమంత్రి అభినందనలు తెలుపుతుంది అని అన్నారు, అదేవిధంగా ఆపరేషన్ సిందూర్ మరియు చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో శక్తివంతమైన భారతదేశంలో చూసి యావద్దేశం గర్విస్తుందని కొనియాడారు, ఆపరేషన్ సిందూర్లో మన బలగాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు ప్రతి భారతీయుడికి గర్వకారణం, మన బలగాలు సరిహద్దు అవతల ఉన్న ఉగ్రవాద శిబిరాలను అత్యంత ఖచ్చితత్వంతో ధ్వంసం చేయడం అద్భుతం, ఉగ్రవాదంపై పోరుకు ఆపరేషన్ సిందూర్ ప్రపంచవ్యాప్తంగా కొత్త ఒరవడిని సృష్టించింది అని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు,జిల్ నాయకులు,మండల నాయకులు , పదాధికారులు, నర్సంపేట నియోజవర్గ మండలాల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్,ప్రధాన కార్యదర్శులు,వివిధ మోర్చా అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ భూమిలో పేదలు నిర్మించుకున్న ఇండ్ల కు పట్టాలు ఇవ్వాలి..



**- ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి వినతిపత్రం ఇచ్చిన పేదలు...**

**- అర్హులైన పేదలందరికీ పట్టాలిస్తాం అని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే..**

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్..**



నర్సంపేట మండలం (నిజం చెపుతాం) జూన్ 14: ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న ఇండ్ల కి పట్టాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లు కట్టించి, కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పేదలు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం లోని 601/1 ప్రభుత్వ భూమిలో నిలువ నీడ లేని పేదలు గత 5 సంవత్సరాలకు పైగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు వీరికి నీళ్ల సౌకర్యం లేక ఇబ్బంది పడుతుంటే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గెలిచిన వెంటనే పేదలు నివాసం ఉండే ప్రాంతంలో బోరు వేయడం జరిగిందని అన్నారుకనీస సౌకర్యాలైన మంచినీరు, మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నాము, వర్షాకాలం వచ్చిందంటే తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు పాములు,కీటకాలతో పేదలు సావాసం చేస్తున్నారని అన్నారు, రెవెన్యూ అధికారులకు పట్టాల కోసం అనేక సార్లు దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని అన్నారు కావున తమరు స్పందించి పేదలు వేసుకున్న ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కల్పించి, ఇండ్ల పట్టాలు ఇప్పించి, ఇందిరమ్మ ఇండ్లు కట్టించగలరని కోరడం జరిగింది,దీనికి స్పందించిన నర్సంపేట స్థానికులు అయినా అర్హులైన పేదలందరికి పట్టాలు ఇప్పిస్తాను అని హామీ ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, ఇప్ప సతీష్, కలకోట అనిల్,ఎండి ఫరీదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, జగన్నాథం కార్తీక్, దాసరి నరేష్, తదితరులు పాల్గొన్నారు

# బడిబాట కార్యక్రమంలో సింగరేణి పాఠశాల ఉపాధ్యాయులు




జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 14: భూపాలపల్లి పట్టణంలో శనివారం బడిబాట కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి సింగరేణి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పట్టణంలో పర్యటిస్తూ పదవ తరగతిలో సింగరేణి పాఠశాల విద్యార్థులు సాధించిన ర్యాంకులను మరియు క్రీడలో సాధించిన విజయాలను, ఈ విద్యాసంవత్సరంలో, చేపట్టబోయే కార్యక్రమాలను మరియు అత్యున్నతంగా భోదించేందుకు భోధన సిబ్బందిని నియమించారని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. వారి తల్లిదండ్రులకు సింగరేణి పాఠశాలలో చేర్పించి వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ కావూరి మారుతి మాట్లాడుతూ...సింగరేణి పాఠశాలలో సామాన్యునికి కూడా మంచి విద్యను అందించాలనే సదుద్దేశం తో గౌరవ సి%ఎండి బలరాం గారు బలమైన కోరిక అని అందుకు గాను నామమాత్రం ఫీజు తో భోధన అందివాలనే సదుద్దేశం తో సింగరేణి పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిచేందుకు కృషి చేస్తున్నారని ఆయన తెలియజేశారు . అదేవిధంగా పాఠశాల విద్యార్థులు 2024- 25 విద్యా సంవత్సరం లో పదవతరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి సింగరేణి పాఠశాలకు గుర్తింపు తెచ్చారు, కుమారి ఆశ్రిత కు 548 మార్కులు వచ్చాయని అంతేకాకుండా జిల్లా స్థాయి రాంక్యులను కైవసం చేసుకున్నారని, ఇదే స్ఫూర్తితో ఈ విద్యా సంవత్సరం మొదలు నుండే విద్యార్థులకు జిల్లాలో గుర్తింపు సాధించే దిశగా పాఠశాల విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతుందని, అన్ని పాఠశాలకు దీటుగా విద్యను అందించే బోధనా సిబ్బందిని నియమించామని వారు తెలియజేశారు. కావున భూపాలపల్లి పరిసర ప్రాంత ప్రజలు విద్యార్థులను సింగరేణి పాఠశాలలో చేర్పించి వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూఫ్సీ రాణి మాట్లాడుతూ... జాతీయ, జిల్లా స్థాయి, సైన్స్ ఎగ్జిబిషన్ లలో వివిధ ఒలంపియాడ్ లలో మంచి మార్కులు సాదించారని, సింగరేణి పాఠశాలలో విద్యార్థులకు విద్యనే కాకుండా క్రీడల కూడా ప్రోత్సహించడానికి పీఈటి ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, విశాలమైన క్లాస్ రూమ్ లో మరియు అతిపెద్ద గ్రౌండ్ కూడా సింగరేణి పాఠశాలకు ఉండడం చాలా సంతోషమని, సింగరేణి పాఠశాల అభివృద్ధికి ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి చాలా తోడ్పాటును అందించారని, పాఠశాలకు కావలసిన అన్నీ సామగ్రిని సమకూర్చారని తెలిపారు. గత సంవత్సరం స్ఫూర్తితో ఈ విద్యార్థి సంవత్సరంలో కూడా 10 తరగతి లో జిల్లా స్థాయి లో గుర్తింపు సాధించే దిశగా నిలబెట్టడానికి కృషి చేస్తానని వారు తెలియజేశారు. కావున విద్యార్థుల తల్లిదండ్రుల సింగరేణి పాఠశాలలో చేర్పించి వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని రాజి మార్గాన్ని ఎంచుకోండి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి.హెచ్ రమేష్ బాబు**





జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 14: రాజి మార్గాన్ని ఎంచుకొని వివాదాలు లేని జీవితాలను గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి. హెచ్.రమేష్ బాబు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ చిన్న చిన్న విషయాల్లో పంతాలకు పోయి గొడవలు పెట్టుకుంటే నష్టమే తప్ప లాభం ఉండదన్నారు. జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని రాజి పడి కేసులో నుండి బయటపడాలని జడ్జి గారు తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.నాగరాజు మాట్లాడుతూ క్షమా గుణాన్ని కలిగివుండడం గొప్ప విషయం అన్నారు. ప్రతిఒక్కరు సోదరభావంతో మెలగాలని వారు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అదిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు, డి.ఎస్.పి సంపత్ రావు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి.ప్రియాంక, బెంచి మెంబర్లు సంగేమ్ రవీందర్, ఎం.రజినీకాంత్, మంగళపల్లి రాజ్ కుమార్, లింగంపల్లి విష్ణు, భూక్యా రమేష్ నాయక్, మొయినుద్దీన్, మచ్చ వసంత, సంధ్య, పోలిసు అధికారులు నరేష్ కుమార్, మల్లేష్, సాంబమూర్తి, న్యాయవాదులు ఎం.డి రఫీక్, బ్యాంకు ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాలరీస్ వారిచే బంజారీ విద్యార్థుల కుదనపు గదుల నిర్మాణ సహకారం



గార్ల, జూన్ 14, నిజం న్యూస్:– బంజారా సేవా సమితి ద్వారా ఏర్పాటైన బంజారా సేవ సమితి హైస్కూల్ నందు అదనపు గదుల నిర్మాణం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆర్థిక సహాయం ద్వారా నిర్మించడం జరిగిందని, జూన్ 14న బంజారా సేవా సమితి వ్యవస్థాపకులు తెలిపారు. జనరల్ మేనేజర్ కృష్ణయ్య ప్రారంభోత్సవ కార్యక్రమంలో విచ్చేసిన విశిష్ట అతిథులకు బంజారా సాంప్రదాయా నృత్యాలతో , స్వాగతం తెలిపారు. కార్యక్రమ గురించి బంజారా సేవా సమితి ప్రెసిడెంట్ తేజావత్ జోగ్ రామ్ మాట్లాడుతూ బంజారా సేవా సమితి ద్వారా చేయబడుతున్న సేవా కార్యక్రమాల గురించి విద్యార్థుల ప్రతిభ నైపుణ్యాలు ప్రదర్శించడం చేసినారు. ఈ కార్యక్రమమును ఉద్దేశించి శ్రీ కృష్ణ జనరల్ మేనేజర్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఇల్లెందు, వారు మాట్లాడుతూ బంజారా సేవా సమితి ద్వారా గార్ల, బయ్యారం, టేకులపల్లి, డోర్నకల్ మరియు కామేపల్లి మండలాలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని ప్రశంసించినారు. గదుల నిర్మాణం కొరకు సహకరించిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారికి ప్రత్యేక ధన్యవాదములు జోగ్రామ్ తేజావత్ సభలో తెలిపినారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రవికుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ అజ్మీర తుకారాం, వెంకటేష్ సూపర్ ఇంటెండెంట్ ఇంజనీర్ (ఎస్ సి సి ఎల్) బంజారా సేవాసమితి ప్రతినిధులు, సేన మేనేజర్, కిరణ్ సత్యమూర్తి, అకాడమిక్ డైరెక్టర్, అశోక్, సమత, భవ్య, యాస్మిన్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# అలయన్స్ క్లబ్ శరవణ ఆధ్వర్యంలో రక్తదానం...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జూన్ 14: -ఆలయన్స్ క్లబ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ రక్త దాతలు దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరం స్థానిక రోటరీ బ్లడ్ బ్యాంక్లో నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు యాళ్ళ రత్నరావు ముందుగా రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. క్లబ్ కార్యదర్శి దూళిపూడి రామకృష్ణ, జిల్లా ఛైర్మన్ పడాల సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు కోలా సాయిబాబా, వి గోవింద్, జి జయసూర్య, బి వెంకట లచ్చారావు, ఎం సతీష్, యాళ్ళ గోపీకృష్ణలు రక్తదానం చేసి సేవా భావాన్ని చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్ పెంకే గోవిందరాజు హాజరై క్లబ్ సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.ప్రోగ్రామ్ చైర్మన్ టిఆర్ ఠాగూర్ మాట్లాడుతూ రక్తదానం ఒక మహత్తరమైన కార్యమని వివరించారు. పూర్వ జిల్లా గవర్నర్ కొవ్వూరి మునిరెడ్డి సభ్యులను అభినందించారు.క్లబ్ ఎక్స్టెన్షన్ చైర్మన్ దిలీప్ కుమార్ సదనాని ఈ కార్యక్రమం వెనుక ఉన్న ప్రణాళిక, లక్ష్యాలను వివరించారు. రోటరీ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ పి కామరాజు మాట్లాడుతూ ఒక యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలను రక్షించగలదని చెప్పారు. ఈ సందర్భంగా యక్కల వీరమోహన్ రావు, పి సేతు మాధవరావు, క్లబ్ కోశాధికారి దామిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని రక్తదాన ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.

# తల్లికి వందనంతో చరిత్ర సృష్టించిన కూటమి ప్రభుత్వం:- ఎమ్మెల్యే నల్లమిల్లి

నిజం చెప్తా న్యూస్ బిక్కవోలు మండల ప్రతినిధి జూన్ 14 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఎకౌంట్లో డబ్బులు జమ కావడంతో ఆనందంలో ఉన్న బలబద్రపురం గ్రామ మహిళలు విద్యార్థులను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కలిశారు వారితో ముఖాముఖి నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తల్లికి వందనం పథకం అమలు చేసి కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని తెలిపారు గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమ్మ ఒడి పథకం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15000 చప్పున ఇస్తానని చెప్పి ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఆ మాట తప్పి ఇంట్లో ఒకరికి మాత్రమే ఇచ్చారని అది కూడా ఒక సంవత్సరం 15000 మరొక సంవత్సరం 14000 మరొక సంవత్సరం 13000 చప్పున ఇచ్చి చివరి సంవత్సరం ఎగనామం పెట్టారని అలాంటివారు ఇప్పుడు కూటమి ప్రభుత్వం మీద, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మీద విష ప్రచారం చేయడం తగదని తెలిపారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పథకం ద్వారా ఒకరు ఉంటే 13000 ఇద్దరూ ఉంటే 26000 ముగ్గురు ఉంటే 39,000 నలుగురు పిల్లలున్న వారికి 52,000 బ్యాంకు ఖాతాల్లో జమ కావడం చూస్తామని, 2000 రూపాయలు స్కూలు మెయింటినెన్స్ కోసం ఉపయోగిస్తారని తెలిపారు.అర్హులైన వారి అందరికి ఈ పథకం అందుతుంది అని ఇంకా ఎవరికైనా ఏవిధమైన సమస్యలు ఉన్నా స్థానిక సచివాలయంలో సంప్రదించాలిని తెలియజేసారు. తల్లికి వందనం ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు సీఎం నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం నాయకులు, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మాజీ ఎంపీటీసీ నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి, నీటి సంఘ అధ్యక్షులు నల్లమిల్లి సుబ్బారెడ్డి (దత్తుడు) గ్రామ శాఖ అధ్యక్షులు మల్లిడి సుబ్బారెడ్డి,ఎంపీటీసీ చిన్నం వీర రాఘవరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లిడి కనక ప్రసాద్ రెడ్డి ( దొరబాబు), తేతల సుబ్బారెడ్డి, మండ సూరిబాబు,ఎస్.అయ్యప్ప గణేష్ కుమార్, కొర్నాల సూరిబాబు, నేదురి చిన్న మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు





# పందలపాక ఉన్నత పాఠశాలలో యోగ ఆంధ్ర సన్నద్ధ కార్యక్రమం

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జూన్ 14 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రభుత్వ ఆదేశానుసారం ఈనెల 21వ తారీఖున జరుగు అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా సన్నద్ధ కార్యక్రమాలను నిర్వహించారు పాఠశాల ఆట స్థలం నందు ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి పరిరక్షణలో వ్యాయామ దర్శకులు ద్వారంపూడి యువరాజా రెడ్డి యోగా శిక్షకులుగా కార్యక్రమం నిర్వహించారు ప్రభుత్వ ఆదేశానుసారం 45 నిమిషాల కార్యక్రమం ప్రకారం ప్రార్థన సూక్ష్మవ్యాయమాలు ఆసనాలు ప్రాణయామాలు ధ్యానం ముగింపు ప్రార్థన తో నియమబద్ధంగా యువ రాజారెడ్డి విద్యార్థులు ఉపాధ్యాయులతో చేయించారు ఆసనాలలో తాడసనం వృక్షాసనం త్రికోనాసనం అర్థ చక్రాసనం పద్మాసనం వజ్రాసనం హలాసనం ధనురాసనం భుజంగాసనం సర్వాంగాసనం సుఖాసనం వంటి పలు ఆసనాలను విద్యార్థులు ఉపాధ్యాయులతో నియమబద్ధంగా యువరాజ రెడ్డి చేయించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి మనిషి తమ జీవితంలో యోగాన్ని అంతర్భాగం చేసుకుంటే అనారోగ్యం లేకుండా ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు జూన్ 21 వరకు ప్రతిరోజు సాయంత్రం సన్నద్ధ యోగా కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోణాల సత్తిరాజు, ఉపాధ్యాయ ప్రతినిధి కర్రీ వీర్రెడ్డి, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు జక్క వీరభద్రరావు,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# తల్లికివందనంతో చరిత్ర సృష్టించిన చంద్రబాబు....

**- దుర్గా ప్రసాద్ శాస్త్రి**



బాపట్ల( నిజం చెపుతాం )జగన్ కి, అతని కాలకేయ ముఠాకు రాష్ట్రం అభివృద్ధి చెందడం, పేదవాడు సంతోషంగా ఉండటం నచ్చదు. అందుకే తల్లికి వందనం పథకం పై సైతం దుష్ప్రచారం చేస్తున్నారు.టీడీపీ నాయకులు చివకుల దుర్గాప్రసాద్ శాస్త్రి,సూపర్ సిక్స్ లో కీలకమైన తల్లికి వందనం పథకం అమలయ్యేసరికి పేటీఎం గొర్రెలకు, వైసీపీ నాయకులకు గొంతులో పచ్చి వెలక్కాయ పడింది. దానితో ఏమి మాట్లాడాలో తెలీక అవాకులు, చవాకులు పేలుతున్నారు. 2019 నుంచి 2024 వరకూ ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఆర్థిక విధ్వంసంతో 2024 ఎన్నికల ముందు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఏ స్థితికి దిగజారిందో అందరికీ తెలిసిందే. ప్రభుత్వ ఉద్యోగులకు జీతం ఇవ్వాలి అంటే అప్పు కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి జగన్ జమానాలో ఉండేది. కూటమి అధికారంలోకి వచ్చాక ఏడాదిలోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్ది, ఒకపక్క అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ, సూపర్ సిక్స్ అమలు చేస్తోంది. ఉత్తి బటన్లు నొక్కి డబ్బా కొట్టుకోవడం జగన్ నైజం. ఎన్నికల ముందు విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ డబ్బులు నొక్కేసి తనవారికి కాంట్రాక్టు బిల్లులు రిలీజు చేసిన ఘనత జగన్ ది. జగన్ ఎగ్గొట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ తాను ఇవ్వటమే కాకుండా ఇచ్చిన మాట ప్రకారం ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వంలోని మోదీ,చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ గార్లది. ఇక పాఠశాలలు తెరిచిన రోజే పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, బెల్టులు విద్యార్థులకు అందించిన ఘనత నారా లోకేశ్ గారిది అనే దుర్గా ప్రసాద్ శాస్త్రి గారు తెలిపారు తెలిపారు అలాగే బాపట్ల మున్సిపల్ హై స్కూల్ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారిని పేరెంట్స్ మీటింగ్ తీసుకువచ్చి ఆ స్కూలు అభివృద్ధికి బాపట్ల ఎమ్మెల్యే వేగశననరేంద్ర వర్మ రాజుగారు వెంటనే నిధులు తెప్పించి స్కూల్ నిర్మాణం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేయడం జరిగింది

# మత్స్యసంపద సమృద్ధిగా లభించి, మత్స్యకార కుటుంబాలు సుఖసంతోషాలతో జీవించాలి

**- గంగమ్మ తల్లికి నిర్వహించిన పూజా కార్యక్రమంలో వనమాడి కొండబాబు**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 14:-మత్స్యసంపద సమృద్ధిగా లభించి, మత్స్యకార కుటుంబాలు సుఖసంతోషాలతో జీవించాలి కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.వేట విరామం అనంతరం మళ్ళీ సముద్రంలో వేటకు బయలుదేరే సమయంలో కాకినాడ ఎటిమొగ నందు కాకినాడ మెకనైజ్డ్ ఫిషింగ్ బొట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీ గణపతి, శ్రీ కాల భైరవస్వామి, శ్రీ మత్స్యనారాయణ, శ్రీ గంగమ్మ తల్లి అమ్మ వార్ల ఆలయంలో మత్స్యకారులు గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు నిర్వహించారు. సముద్ర దేవతగా భావించే గంగమ్మ తల్లిని శాంతింపజేసి, సముద్రంలో ఎటువంటి ప్రమాదాలు కలగకుండా ఉండాలని ప్రార్థిస్తూ హెూమాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లికి కుంభం సమర్పించి, ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. మత్స్య సంపద విరివిగా లభించాలి, మత్స్యకార కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆశిస్తూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేట ప్రారంభానికి ముందు గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించడం మత్స్యకారుల ఆధ్యాత్మిక విశ్వాసానికి నిదర్శనమని, సముద్రం మత్స్యకారులకు



జీవనాధారం కావడంతో గంగమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని కోరుతూ శ్రద్ధాభక్తులతో ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మత్స్య కారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, మత్స్య కారులు కొలిచే గంగమ్మ తల్లి కృపాకటాక్షంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని, మత్స్య కార సమస్యలపై అపారమైన అవగాహన కల్గిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాలనలో మత్స్య కారులను అన్ని విధాలా ఆదుకొని వారిలో ఆత్మస్థర్యం నింపారని, ప్రతీ ఏటా ఏప్రిల్ 15 నుండి జూన్ 15 వరకు మత్స్యకారులకు సముద్రంలో వేట నిషేధం అమలు చేయడం ఆనవాయితీగా వస్తుందని, వేట విరామం సమయంలో మత్స్యకారులకు ప్రభుత్వం తరుపున రూ. 20 వెల రూపాయలు చొప్పున అందజేసి ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు దేన ని అన్నారు. రెండు నెలల వేట విరామం



అనంతరం తిరిగి సముద్రంలోకి వేటకు వెళ్లే ముందు మత్స్యకారులు గంగమ్మ తల్లికి పూజలు చేయడం అనాదిగా వస్తున్న ఆచారమని దానిలో భాగంగా కాకినాడ మెకనైజ్డ్ ఫిషింగ్ బొట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆధ్యాత్మిక కార్యక్రమం మరియు అన్నదానం చేపట్టడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సంగాని నాగేశ్వరరావు, మత్స్యకార నాయకులు బలసాడి రంగారావు, పినపోతు తాతరావు, ఉపాధ్యక్షులు మల్లాడి రాజు, పాలెపు ధర్మారావు, లంకే నూకరాజు, ప్రధాన కార్యదర్శి నాటి ధర్మారావు, కార్యదర్శిలు చెక్కా లక్ష్మణరావు, వనమాడి కోయ రాజు, పినపోతు శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ లు లంకాడి వీర్రాజు, కొంపెల్ల రాంబాబు, పొన్నాడ లోకేష్ వర్మ, పేమ్మాడి విశాఖ, ట్రజరర్ చింతా పెర్రాజు, సంగాని ధర్మా రావు, తదితరులు ఉన్నారు.

# పని పథకాన్ని గ్రామస్తులు అందరూ సద్వినియోగం చేసుకుంటూ గ్రామాభివృద్ధికి సహకరించాలి.... తాండ్ర



బాపట్ల (నిజం చెపుతాం )జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామంలో జరిగిన గ్రామ సభలో పాల్గొని ప్రసంగిస్తున్న ఎంపీటీసీ సభ్యులు మరియు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. గ్రామ సభలో ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని పిలుపునిచ్చారు. పనిదినాలు ఎక్కువగా నమోదు చేసుకోవటం వలన ప్రజలకు మేలు జరగటమే కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామానికి అభివృద్ధి కొరకు నిధులు కూడా మంజూరు కావడతాయి అని తెలియ జేశారు. పని పథకానికి అర్హులైన వారు వెంటనే జాబ్ కార్డుల కొరకు అప్లై చేసుకోవాలి అని సూచించారు. వార్షిక సామాజిక తనికీలలో భాగంగా పటిష్ఠమైన ఆడిట్ నిర్వహించి, లోటు పాట్లను సరిదిద్దుకునే విధంగా గ్రామస్తులకు అధికారులకు తెలియ జేసిన ఆడిట్ అధికారి సుదర్శన్ కు ధన్యవాదాలు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై గ్రామస్తులను చైతన్య పరుస్తున్న జిల్లా స్థాయి అధికారి మహేష్ మరియు మండల స్థాయి అధికారి శివయ్యలను ఎంపీటీసీ సభ్యులు మరియు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అభినందించారు. గ్రామ సభలో సెక్రెటరీ పి వేంకటేశ్వర రావు, టీడీపీ యూనిట్ ఇన్చార్జి మాడా శ్రీనివాసరావు, టీడీపీ గ్రామ పార్టీ ఇంచార్జీ మునిపల్లె చిన్న, జనసేన ఇన్చార్జి గరిగంటి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు తాండ్ర శ్రీనివాసరావు, సాయన రాంబాబు, గ్రామస్తులు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం....





కాకినాడ, జూన్ 14 (నిజం ప్రతినిధి):కాకినాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని రెవెన్యూ ఉద్యోగుల సౌకర్యార్థం డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు.. రెవెన్యూ అధికారులతో కలిసి ప్రారంభించారు. కాకినాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన సుమారు 450 మంది రెవెన్యూ ఉద్యోగులు వారి కుటుంబీకులు ఈ కంటి వైద్య శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి కంటి శస్త్రచికిత్సలకు ప్రతిపాదించారు.ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణలో అత్యంత కీలక పాత్ర పోషించే రెవెన్యూ ఉద్యోగుల సౌకర్యార్థం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం గొప్ప శుభ పరిణామం అని అన్నారు. నిత్యం సమయం లేకుండా ఉద్యోగ పరమైన బాధ్యతలను నిర్వర్తిస్తున్నప్పటికి వ్యక్తిగత ఆరోగ్యాన్ని ఎవరు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఆరోగ్యపరంగా మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే మరింత సమర్థవంతంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. రెవెన్యూ ఉద్యోగుల అవసరాను దృష్టిలో ఉంచుకుని ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుచేసిన కాకినాడ రెవెన్యూ డివిజన్ అధికారిని, డా.అగర్వాల్ కంటి ఆసుపత్రి వైద్యులను ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి డీబీఐ చైనులు, కాకినాడ రూరల్ మండలం తహసిల్దార్ ఎస్ఎల్ఎన్ కూమారి, ఆర్డీవో కార్యాలయం సిబ్బంది కెవిస్వి.సుబ్బారావు, కృష్ణ, దుర్గాప్రసాద్ , రమణ మూర్తి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.